విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

బుధవారం 13 ఆగస్టు 2025 8 పేజీలు

రైతులకు యూరియా కష్టాలు

- సొసైటీల వద్ద రైతుల బారులు
- ముదునూరులో తెల్లవారుజాము నుంచే రైతుల బారులు
- పోలీస్ సహకారంతో అరకొర అందజేత
- అధికారులకు రైతులకు మధ్య వాగ్వాదం

విశాలాంధ్ర, ఉయ్యూరు : మండలంలోని ముదునూరులో మంగళవారం యూరియా కోసం రైతులు బారులు తీరారు. తెల్లవారుజాము నుంచే ఆధార్ కార్డులు ఆధార్ పాస్ పుస్తకాలు చేతబడి సొసైటీ ముందుకు క్యూ కట్టారు. రైతుల రద్దీని దృష్టిలో ఉంచుకొని మండల తాసిల్దార్ సురేష్ కుమార్, ఆర్ఐ వీఆర్వోలతో పాటు, వ్యవసాయ విస్తరణ అధికారి నిశీగ్రేసుతో పాటు రూరల్ ఎస్సై సురేష్ కుమార్ పోలీస్ బందోబస్తు తో గ్రామ వ్యవసాయ పరపతి సంఘం వద్దకు చేరుకున్నారు. 11 గంటల వరకు సొసైటీ సెక్రెటరీ రాకపోవడంతో రైతుల ఆగ్రహం వ్యక్తం చేశారు ఆయన వచ్చిన తర్వాత సొసైటీలో యూరియా నిల్వలను తెలుసుకొని ఏ విధంగా -మిగతా 2 లో ...

యూరియా సరఫరాలో ప్రభుత్వం విఫలం

హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ

విశాలాంధ్ర-చల్లపల్లి : రైతులకు యూరియా సరఫరాలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని వక్కలగడ్డలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి రైతుకు అవసరమైన యూరియాను -మిగతా 2 లో ...

ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం పోరు

- విద్యార్థుల హక్కులను కాలరాస్తున్న జీఓలను రద్దు చేయాలి
- బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టల్స్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి
- ఏఐఎస్ఎఫ్ ఉమ్మడి రాష్ట్ర మాజీ సహాయ కార్యదర్శి ఆకిటి అరుణ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్రంలో ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం పోరు సాగించాలని ఏఐఎస్ఎఫ్ ఉమ్మడి రాష్ట్ర మాజీ సహాయ కార్యదర్శి, సీపీఐ గుంటూరు నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో గుంటూరు మల్లయ్యలింగంభవన్ వద్ద ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ -మిగతా 2 లో ...

ఉద్యమాల్లో ఏఐఎస్ఎఫ్ కీలకం

- విద్యార్థుల హక్కుల సాధనకై నిరంతర పోరాటాలు
- ఆవిర్భావ దినోత్సవంలో జి కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ: దేశస్వాతంత్ర్య ఉద్యమాల్లో అఖిలభారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) కీలక పాత్ర పోషించిందని సమాఖ్య రాష్ట్ర మాజీ అధ్యక్షుడు జి కోటేశ్వరరావు పేర్కొన్నారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం నగరంలోని దాసరిభవన్ వద్ద జరిగిన కార్యక్రమంలో సమాఖ్య రాష్ట్ర మాజీ అధ్యక్షుడు జికోటేశ్వరరావు పతాకా విష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఏఐఎస్ఎఫ్‌కు భారతదేశంలో ఘనమైన పోరాట చరిత్ర ఉందని తెలిపారు. స్వాతంత్ర్యం రాకపూర్వమే ఉత్తరప్రదేశ్‌లోని లక్నో నగరంలో 1936 ఆగస్టు 12న ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించి తొలినాళ్లలో బ్రిటిష్ సామ్రా జ్యవాదులను ఈ దేశం నుంచి తరిమికొట్టే ఉద్దేశంతో, యువతీ, యువకుల్లో దేశభక్తి నింపిందన్నారు. ఆనాటి ఉద్యమాలలో కీలక పాత్ర పోషించి పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన ఏకైక విద్యార్థి సంఘం అని తెలిపారు. స్వాతంత్ర్యనంతరం శాస్త్రీయ విద్యావిధానం అమలు, -మిగతా 2 లో ...

అడ్డగోలుగా మందులు విక్రయిస్తే చర్యలు

డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణా

విశాలాంధ్ర-ఏ కొండూరు : మెడికల్ దుకాణదారులకు మందులను అడ్డగోలుగా విక్రయించడం చేస్తే చర్యలు తప్పవవని మెడికల్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఎ. కృష్ణా పేర్కొన్నారు. మండలంలోని వివిధ మెడికల్ దుకాణాలను ఆయన మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ రాసిన మందుల చీటి లేకుండా మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు అని మెడికల్ దుకాణదారులను హెచ్చరించారు. ప్రతి మెడికల్ దుకాణంలో అధిక ధరలకు మందులు విక్రయించడం కోడా నేరం అవుతుందని అలానే మెడికల్ దుకాణ లైసెన్స్ తో కొందరు ఇంజక్షన్లు సెలైన్లు ను ఎక్కిస్తున్నారని ఆనే తన దృష్టి వచ్చిందని. అలాంటి వారిని ఉపేక్షించేది లేదని అన్నారు. డ్రగ్ లైసెన్స్ ఉన్నవారు ప్రతి ఒక్కరు ఫార్మా సిస్టును దుకాణంలో ఉంచి మందులు విక్రయించాలనే నిబంధను ప్రతి దుకాణ యజమాని పాటించాలని ఆయన సూచించారు. మండలంలో -మిగతా 2 లో ...

స్వాతంత్ర్య దినోత్సవానికి శరవేగంగా ఏర్పాట్లు

పరిశీలించిన కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖర్‌బాబు

విశాలాంధ్ర-విజయవాడ: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీ శ అధికారులను ఆదేశించారు. వేడుకలకు చేపట్టిన తుది ఏర్పాట్లను మంగళవారం ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జిల్లా కలెక్టర్ డా.జి లక్ష్మీశ, నగర పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల15వ తేది శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించేందుకు నగరపాలక సంస్థ, సాధారణ పరిపాలన శాఖ, వైద్య ఆరోగ్య, విద్యుత్, పోలీస్, ఫైర్ శాఖలతో సమన్వం చేసుకుని ఇటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రణాళికబద్ధంగా అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలన్నారు. ఏర్పాట్ల పరిశీలనలో ఆర్డీవో కే చైతన్య, అడిషనల్ సిపి కేజీవి సరిత, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

పోరాటాల్లో ముందుండే ఏఐఎస్ఎఫ్

ఆవిర్భావ దినోత్సవంలో మహంకాళి సుబ్బారావు

విశాలాంధ్ర-నరసరావుపేట: అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) 90వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు పట్టణంలో ఘనంగా జరిగాయి. ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు మహంకాళి సుబ్బారావు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయం వద్ద ఏఐఎస్ఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహంకాళి సుబ్బారావు మాట్లాడుతూ ఉద్యమాలలో ఉద్భవించి, పోరాటాల్లో రాటుదేలి సామ్యవాద సామాజ స్థాపన కోసం ఆవిరళ త్యాగాలతో ఉద్యమాన్ని నిర్మిస్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని, స్వాతంత్రం మా జన్మ హక్కు అని భారత జాతి ఎలుగెత్తి నినదిస్తున్న తరుణంలో పొత్తిళ్లలోనే పిడికిలి బిగించి 1936 ఆగస్టు 12 ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావించిందన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పాలనకు సమాధి కట్టడంలో అగ్రభాగాన -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యమాల్లో ఏఐఎస్ఎఫ్ కీలకం

విద్యార్థుల హక్కుల సాధనకై నిరంతరం పోరాటాలు సాగిస్తూ "చదువు పోరాడు.. పోరాడి సాధించు.." నినాదాలతో విద్యార్థులకు మరింత చేరువై విద్య సమస్యల పరిష్కారంతో విద్యార్థి సమాఖ్య మరింత బలో పేతం అవ్వాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థి సమాఖ్య జిల్లా కార్యదర్శి కారెపు కార్తీక్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర బడ్జెట్లలో విద్యకు ఎక్కువ నిధులు కేటాయించి, విద్య సామాన్యు లకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోకుండా, ఒక పక్క కేంద్ర ప్రభుత్వం ఎన్ఇపి పేరుతో శాస్త్రీయ విద్యను నేటితరానికి దూరంచేస్తూ విద్యను కాషాయీకరణ చేస్తున్న విధానాన్ని ఏఐఎస్ఎఫ్గా పూర్తిగా ఖండిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ నిరంకుశ విధానాలపై మరియు విద్య హక్కు చట్టాన్ని పటిష్టముగా అమలు చేసేవిదంగా భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమించేందుకు సిద్ధంగా ఉండాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు రంజిత్, జగదీశ్, రాయలసీమ యూనివర్సిటీ కార్యదర్శి శరత్, ఏఐఎస్ఎఫ్ నగర మాజీ అధ్యక్షులు పి.తాతారావు, ఏఐవైఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు కంచర్ల భార్గవ్, లంకా గోవిందరాజులు విద్యార్థి సమాఖ్య నాయకులు అభి, షణ్ముఖ ప్రియ, ప్రమోద యువజన సమాఖ్య నాయకులు సింగంశెట్టి మోహన ప్రసాద్, ఖయూమ్, రామకృష్ణ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం పోరు

వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసి అరుణ్ కుమార్ ఏఐఎస్ఎఫ్ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం మా జన్మ హక్కు అంటూ దేశాన్ని పాలిస్తున్న బ్రిటిష్ తెల్లదొరలను తరిమికొట్టడం కోసం ఆవిర్భవించిన సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. 1936 ఆగస్టు 12న ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఆవిర్భవించి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంతంగా పోరాటం నిర్వహిస్తూ నేటికి 90 సంవత్సరాలు పూర్తి చేసుకుందని తెలిపారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యశ్వంత్ రఘువీర్ మాట్లాడుతూ ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. యువగళం పాదయాత్రలో పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే జీఓ నెంబర్ 77 రద్దు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే వైద్య విద్యను ప్రైవేటీకరణ చేయకుండా జీఓ 107, 108 రద్దు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం రాబోయే కాలంలో సమరశీల పోరాటాలు నిర్వహించేందుకు సిద్ధం కావాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ప్రణీత్, ప్రత్తిపాడు అధ్యక్ష, కార్యదర్శులు డేవిడ్, అమర్నాథ్, నగర సహాయ కార్యదర్శి వెంకట్, అజయ్, ఆనంద్, అమీర్, ప్రసన్న, సుబ్బు, నాని, కుమార్, కార్తీక్, దుర్గ ప్రసాద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

పోరాటాల్లో ముందుండే ఏఐఎస్ఎఫ్

నిలిచింది. నాటి నుండి నేటి వరకు దేశాన్ని ప్రగతి పదం వైపు నడిపించడానికి పోరాటాల మార్గాన్ని ఎంచుకుంది. మార్క్సిజం లెనినిజం తన ఊపిరిగా శాస్త్రీయ సోషలిజం తన గమ్యంగా సెక్యులర్ జాతీ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం తన కర్తవ్యమని సమరశీల విద్యార్థి ఉద్యమాల నిర్మాణంలో నిమగ్నమైన అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ 89 వసంతాలు పూర్తిచేసుకుని 90 సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా విద్యార్థి లోకానికి శుభాకాంక్షలు తెలిపారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగేశ్వరరావు, మధు మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ 90 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నామని విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా ముందుగా నిలబడే సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు జగదీశ్, గోపి, సాయి శ్రీనాథ్, జాన్సన్ బాబు, అశోక్, గోపికృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

అడ్డగోలుగా మందులు విక్రయిస్తే చర్యలు

కిడ్నీ ప్రభావిత ప్రాంతాలు ఎక్కువ ఉన్నందున మెడికల్ దుకాణాలలో కోడా నొప్పులు సంబంధిన మందులు ను అడ్డగోలు గ అమ్మేస్తున్నారు అనే విషయం పై కోడా ఆయన స్పందించారు నొప్పులు మాత్రలు ఇచ్చే సమయంలో రోగులు వద్ద డాక్టర్ సూచించన చీటి ఉంటేనే మందులను విక్రయించలి అని ఆయన దుకాణ దారులు కు సూచించారు మెడికల్ దుకాణ దారులు డ్రగ్ లైసెన్స్ ఉత్తర్వులను అతిక్రమించే విధంగా ఉంటే అట్టి వారి లైసెన్స్ లు రద్దు చేయబడతయాని అని ఈ సందర్భంగా మెడికల్ దుకాణదారులను హెచ్చరించారు.

సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్‌గా బాలకోటయ్య

విశాలాంధ్ర-విజయవాడ: అమరావతి బహుజన జెఏసీ అధ్యక్షుడు పోతుల బాలకోటయ్యకు రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్‌గా రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం నియమించింది. ఈ ప్రతిష్టాత్మకమైన బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు బాలకోటయ్య కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాపై ఉంచిన నమ్మకాన్ని శక్తివంచన లేకుండా పనిచేసి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలలోకి పూర్తిస్థాయిలో తీసుకెళ్లేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

యూరియా కష్టాలు

పంపిణీ చేయాలనేది చర్చించి అధికారులం దరూ కూపన్ పద్ధతిని ప్రవేశపెట్టారు. ఈ పద్ధతిలో సొసైటీలో నిలువ ఉన్న పదిటన్నుల యూరియాను ఎకరాకు బస్తా చొప్పున ఇచ్చేందుకు నిర్ణయించారు ఈ విషయంలో రైతులకు అధికారులకు మధ్య తీవ్ర వాగ్యుద్ధం చెలరేగింది వున్న పది టన్నుల యూరియాను 150 మంది రైతులకు సరికొచ్చేందుకు సరిపుచ్చేందుకు పంపిణీ ప్రారంభించారు. పోలీస్ బందోబస్తు క్యూ లైన్లు కట్టిన రైతులు అందించిన ఏరియాని తీసుకుని తిరిగారు. అయితే టోకెన్లు పొందిన వారందరికీ యూరియా అందకపోవటంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగిలిన వారందరికీ గ్రామంలోని రిటైల్ దుకాణంలో యూరియా అందిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఎట్టకేలకు పోలీస్ పహారా మధ్య రైతులకు అరకొర యూరియాను అందించారు.

యూరియా సరఫరాలో ప్రభుత్వం విఫలం

కూటమి ప్రభుత్వం సకాలంలో అందించలేకపోయింద న్నారు. రైతులంతా సహకార సంఘాల వద్ద పడికాపులు కాస్తున్నారని, లోడ్ వచ్చిన అరగంటకే యూరియా అయిపోవడంతో రైతులు నిరుత్సాహంగా వెను దిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదనవెలి బుచ్చారు. ఎకరాకి ఒక బస్తా యూరియా అవసరముండగా ఒక్కొక్కరికి అర బస్తా, పావు బస్తా సరఫరా చేస్తున్నారని విమర్శించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గుత్తికొండ రామారావు మాట్లాడుతూ ఈ సంవత్సరం ముందస్తుగా నాట్లేసామనే ఆనందంలో రైతులు ఉండగా యూరియా కొరత రైతుల నడ్డి విరిచిందని ఎద్దేవా చేశారు. సహకార సంఘాల వద్ద రైతులకు కావాల్సిన యూరియా సరఫరా చేయకపోవడం తో ఒక్కొక్క రైతు రెండు మూడు సార్లు తిరిగి యూరియా తీసుకోవాల్సి వస్తుందని దాంతో రవాణా ఖర్చులు అధికమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఏడు ఏదో ఒక విపత్తు రైతును ముంచుతుంటే ఈ ఏడాది యూరియా రూపంలో విపత్తు వచ్చిందని విమర్శించారు. ప్రతీ సారి ప్రకృతి వల్ల విపత్తు సంభవిస్తే.... ఈ సారి పాలకుల నిర్లక్ష్యం వల్ల సంభవించిందని పేర్కొన్నారు.

సీపీఐ కృష్ణా జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం దాటిన వారికి సరైన అవగాహన లేక రైతులకు యూరియా అందించడంలో పూర్తిగా విఫలం చెందారన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ శాఖ మంత్రి ఉన్నాడా లేదా అనే అనుమానం వ్యక్తం అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఎంత విస్తీర్ణంలో వ్యవసాయం జరుగుతుంది దానికి ఎంత యూరియా అవసరమవుతుందనేది పూర్తి లెక్కలు ఉంటాయని కానీ దానికి తగ్గట్టు ఎరువులు అందించలేకపోతున్నారన్నారు. కనీసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చే పరిస్థితి కూడా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

సహకార సంఘాలకు పూర్తిస్థాయిలో ఎరువులు సప్లై చేయడం లేదని, అరకొరాగా పంపుతున్న ఎరువులు రైతులందరికీ అందడం లేదని విమర్శించారు. పాస్ పుస్తకాలకు ఆధార్ లింకు లేపోతే రైతులను తిప్పి పంపిస్తున్నారని తెలిపారు. రైతు సంక్షేమమే ముఖ్యమని ఊదరగొట్టే ప్రభుత్వాలు రైతులకు తగిన న్యాయం చేయలేకపోతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమం లో రైతు సంఘం నాయకులు వేమూరి రత్నగిరి రావు మల్లు పెద్ది బోసు లు పాల్గొన్నారు.

ప్రమాదకరమైన, పాడైపోయిన ఫెన్సింగ్‌లకు మరమ్మతులు చేయండి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలో ప్రమాదకరమైన, పాడయిన ఫెన్సింగ్‌లకు తక్షణమే మరమ్మతులు నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సంబంధిత అధికారులను ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా కమిషనర్ మంగళవారం కెనాల్ రోడ్, విద్యధరపురం, కుమ్మరిపాలెం సెంటర్, అంబేద్కర్ రోడ్డు, ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్ ప్రాంతాల్లో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యధరపురంలోని ఔట్‌ఫాల్ డ్రెయిన్‌లో నిరంతరం డీసిల్టింగ్ చేస్తుండాలని ఆదేశించారు. అనంతరం ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్‌లోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించి క్యాంటీన్‌లో ఎటువంటి మరుమ్మతులు ఉండరాదని, తాగునీరు, వాడుకపు నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండరాదన్నారు. ఆహారంలో నాణ్యత తప్పనిసరిగా పాటించటంతో పాటు సమయపాలన కచ్చితంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో వీఎంసీ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ కె.సంజయ్ రత్నకుమార్, పర్యవేక్షక ఇంజనీర్ పి.సత్యనారాయణ, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్ పాల్గొన్నారు.

కూలింగ్ ఫ్యాన్‌తో ఒప్పో ఏకైక స్మార్ట్‌ఫోన్ల విడుదల

విశాలాంధ్ర-విజయవాడ: ఒప్పో ఇండియా ఒప్పో కే13 టర్బో సిరీస్ 5జీని ఆవిష్కరించింది. ఇందులో ఒప్పో కే13 టర్బో ప్రో 5జీ, ఒప్పో కే13 టర్బో 5జీ ఉన్నాయి. భారతదేశంలో అంతర్నిర్మిత కూలింగ్ ఫ్యాన్‌ను కలిగి ఉన్న మొట్టమొదటి స్మార్ట్‌ఫోన్లు, స్మార్ట్‌ఫోన్ థర్మల్ నిర్వహణలో కొత్త బెంచ్మార్క్‌ను నెలకొల్పాయి. అధునాతన యాక్టివ్, పాసివ్ థర్మల్ డిజైన్, శక్తివంతమైన ప్రాసెసర్లు, 80డబ్ల్యు సూపర్వూక్‌తో కూడిన భారీ 7000ఎంఏహెచ్ బ్యాటరీతో అమర్చబడింది.ఫాస్ట్ ఛార్జింగ్, 120హెచ్‌జెడ్ కంటికి అనుకూలమైన ఈ-స్పోర్ట్స్ లెవల్ ఫ్లాట్ స్క్రీన్, కే13 టర్బో సిరీస్ అత్యంత డిమాండ్ ఉన్న సందర్భాల్లో కూడా స్థిరమైన, అధిక-పనితీరు అనుభవాలను అందిస్తుంది. వీటి ధరలు 8జీబీ+128జీబీ వేరియంట్ రూ.27,999, 8జీబీ+256జీబీ వేరియంట్ రూ.29,999 ప్రారంభ ధరకు అందుబాటులో ఉన్న ఒప్పో కే13 టర్బో 5జీ మూడు రంగుల ఎంపికలలో అనగా వైట్ నైట్, పర్పుల్ ఫాంటమ్, మిడ్నైట్ మావెరిక్ రంగులలో అందుబాటులో ఉంటాయి.

మండలంలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-వీరులపాడు : మండలంలోని కొణతాలపల్లి గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డా యం హనుమంతరావు పాల్గొని పాడి పశువుల,లేగ దూడల సంరక్షణ కు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు. సబ్సిడీ పై ప్రభుత్వం అందిస్తున్న జొన్న విత్తనాలు, పశువుల దానా అదేవిధంగా ఉపాధి హామీ పథకం ద్వారా బహు వార్షిక పశు గ్రాశాల సాగు, మినీ గోకులం షెడ్ల పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మోజెస్, వీరులపాడు పశువైద్య అధికారి డాక్టర్ ఎల్ రమ్య, పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాతీయ గ్రంథాలయ దినోత్సవం

విశాలాంధ్ర-గంపలగూడెం : గంపలగూడెం మండలం పెనుగొలను శాఖ గ్రంథాలయమునందు గ్రంథాలయ అధికారి జె శ్రీలత ఆధ్వర్యంలో మంగళవారం నాడు జాతీయ గ్రంథాలయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతదేశ గ్రంథాలయ శాస్త్ర పితామహుడు ఎస్.ఆర్. రంగనాథన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. భారతదేశంలో అ క డ మిక్ లైబ్రరీలలో, పబ్లిక్ లైబ్రరీల అభివృద్ధికి, గ్రంథాలయ వ్యవస్థ వికాసానికి విశేషంగా కృషిచేసిన ఎస్. ఆర్. రంగనాథన్ పుట్టినరోజున ఆగస్టు 12న జాతీయ గ్రంథాలయ దినోత్సవం గా జరుపుకో వడ మైనది. ఈ కార్యక్రమంలో పలువురు పాఠకు లు పాల్గొన్నారు.

మద్యపానం మారక ద్రవ్యాల నివారణ కార్యక్రమం

విశాలాంధ్ర- విజయవాడ (వన్ టౌన్) : విద్యాధరపురం బెజవాడ రాజారావు హైస్కూల్ లో మద్యపానం మరియు మారక ద్రవ్యాల గురించి - నివారణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు సైకాలజిస్ట్ గర్రె శంకర్రావు మాట్లాడుతూ మత్తుపదార్థాలకు బానిసలు అయితే వచ్చే ఆరోగ్య సమస్యలు, మనిషి ఎలా నాశనమవుతున్నాడని ఒత్తిడి గురించి వివరించారు. ఆ తదుపరి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్ వి. రామశివ మాట్లాడుతూ మత్తుపదార్థాలు మంచివి కావని సరైన అవగాహన లేక బానిసలు అవుతున్నారని విద్య కేవలం స్కూల్ లోనే కాదు ఇంటి వద్ద కూడా నేర్చుకోవాలన్నారు. ఆ తరువాత పాఠశాల కరస్పాండెంట్ బెజవాడ రాజారావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం మా పాఠశాలలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని యువతలో మత్తుపదార్థములు వాడకాన్ని నిరోధించుటకు కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ శ్యామ్ ప్రకాష్, ప్రిన్సిపాల్ కె ఎల్ ప్రసన్న , ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు నానో ఎరువుల ప్రయోజనాలపై అవగాహన

విశాలాంధ్ర - విజయవాడ (వన్ టౌన్) : తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడిని సాధించేందుకు రైతులు రసాయన ఎరువుల వినియోగాన్ని గణనీయంగా తగ్గించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయాధికారి (డీఏఓ) డీఎంఎఫ్ విజయకుమారి తెలిపారు. రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా ప్రకృతి వ్యవసాయాన్ని రైతులు అనుకరించాలని సూచించారు. విజయవాడ రూరల్ మండలం 1 రైతు సేవా కేంద్రంలో, జిల్లా వ్యవసాయ అధికారి విజయకుమారి ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. అనంతరం నున్నకు చెందిన ఆదర్శ రైతు కొల్లి కోటిరెడ్డి పంట పొలంలో ప్రయోగాత్మకంగా ఇఫ్కో నానో యూరియా, నానో డీఏపీని ఇఫ్కో కిసాన్ డ్రోన్ ద్వారా వరి పంటపై ప్రదర్శనాత్మకంగా పిచికారీ చేసి రైతులకు చూపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ విధానంలో రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరాన్ని రైతులకు వివరించారు. సోలార్ ప్యానెల్స్ కింద పలు రకాల పంటలను ఎలా సాగు చేసుకోవచ్చో వివరించారు. విజయవాడ డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ బొద్దపాటి వెంకటేశ్వరరావు, నానో యూరియా నానో యూరియా, డీఏఈపి వల్ల కలిగే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ రూరల్ వ్యవసాయ అధికారి కుర్రా రఘురాం, ఉద్యాన అధికారి పరమేశ్వర్ రెడ్డి, నున్న పీఏసీఎస్ అధ్యక్షుడు కలకోటి శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు పామర్తి శ్రీనివాసరావు, గంపా శ్రీనివాసరావు, గ్రామ వ్యవసాయ సహాయకురాలు విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాల్లోని 21 శాఖలతో జేఏసీ ఏర్పాటు

విశాలాంధ్ర విజయవాడ ఎడ్యుకేషన్ : విజయవాడలో ఆంధ్రప్రదేశ్ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ వేదిక ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వేదిక చైర్మన్ మధుబాబు, అసోసియేట్ చైర్మన్ బగ్గా జగదీష్ కార్యనిర్వహక కార్యదర్శి పి.హరీష్ మాట్లాడుతూ, గ్రామ వార్డు సచివాలయాల్లోని 21 శాఖలతో జేఏసీ ఏర్పాటు చేశామని తెలిపారు. 6 సంవత్సరాలుగా ఉద్యోగులు వేర్వేరు మార్గాల్లో సమస్యలపై పోరాడినా, వాంఛిత ఫలితాలు రాలేదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు లక్షా 35 వేల మంది ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐక్య వేదిక ఏర్పాటైంది. ముఖ్యంగా ప్రమోషన్లు, బేసిక్ పే, సీనియారిటీ లిస్ట్ లాంటి కీలక అంశాలపై సమిష్టిగా పోరాటం చేయాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఉద్యోగులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గత ప్రభుత్వ హయాంలో రావాల్సిన బకాయిలు ఇంకా చెల్లించలేదని చెప్పారు. ప్రభుత్వం ప్రతి సర్వేలో సచివాలయ ఉద్యోగులు సహకరిస్తున్నప్పటికీ, వ్యక్తిగత మొబైల్ ఫోన్లు వాడడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని, మొబైల్, సిమ్ కార్డులు, ఇతర సౌకర్యాలు ప్రభుత్వమే అందించాలని కోరారు. ఇప్పటివరకు అందాల్సిన స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్లు ఇవ్వలేదని, మల్టిపుల్ ప్రాసెస్ వర్క్ తగ్గించాలని సూచించారు. ప్రొహిబిషనరీ డిక్లరేషన్ సమస్యను కూడా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాబోయే రెండు నెలల్లో జిల్లాల వారీగా కమిటీలు, అనంతరం నాలుగు జోన్లలో మహాసభలు నిర్వహించనున్నట్లు చెప్పారు. గతంలో ఉన్న వాలంటీర్లు ఇప్పుడు లేనందున పని భారం పెరిగిందని, కనీస అవసరమైన ఎలక్ట్రానిక్, టెక్నికల్ పరికరాలు కూడా ప్రభుత్వం అందించకపోవడంతో ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. పి4 సర్వే విషయమై ఉద్యోగులపై అనవసరంగా ఒత్తిడి తెస్తున్నారని, టార్గెట్లు నెరవేర్చని వారిపై మెమోలు జారీ చేస్తున్నారని చెప్పారు. ఈ వ్యవహారంలో ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కోరారు. ఇతర శాఖల ఉద్యోగుల మాదిరిగా, తామనీ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో చేర్చాలని, తమ సమస్యలను వినిపించేందుకు అవకాశం కల్పించాలని వేదిక డిమాండ్ చేసింది. మొదట వినతిపత్రాల ద్వారా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, స్పందించనిపక్షంలో దశలవారీగా ఆందోళనలు చేపట్టనున్నట్లు మధుబాబు వెల్లడించారు. సమావేశంలో ఐక్య వేదిక ట్రెజరర్ - జి సురేంద్ర, పబ్లిసిటీ సెక్రటరీ పులిబండ్ల నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ నోటరీలపై విచారణ

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో అర్హత లేని కొందరు వ్యక్తులు నోటరీలు జారీ చేస్తున్నారని విస్సన్నపేటకు చెందిన నోటరీ న్యాయవాది ఎస్‌వి‌ఈఎస్.ప్రకాశరావు అధికారులకు ఫిర్యాదు చేయగా, విచారణ చేపట్టారు. ఫిర్యాదుదారుడు ప్రకాశరావు తెలిపిన వివరాల ప్రకారం, తిరువూరు నియోజకవర్గంలో తిరువూరులో ఇరువురు న్యాయవాదులు, విస్సన్నపేటలో తనకు మాత్రమే నోటరీ జారీ చేసే అధికారాన్ని ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ఇందుకు విరుద్ధంగా ఎటువంటి అర్హతలు లేని కొందరు విస్సన్నపేటలో నోటరీలు జారీ చేయగా, తన దృష్టికి వచ్చాయన్నారు. ఈ విషయాన్ని విచారించాలని కోరుతూ తిరువూరు ఆర్డీవో డా.కె.మాధురికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తన ఫిర్యాదు మేరకు సదరు నకిలీ నోటరీల అంశంపై విచారించాలని ఆమె విస్సన్నపేట, తిరువూరు తహశీల్దార్లు, విస్సన్నపేట రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు.

ఆక్రమణలు తొలగించండి

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండలంలో నెలకొన్న ఆక్రమణలు తొలగించాలని కలగర గ్రామానికి చెందిన నిగమాను సూరిబాబు అధికారులకు వినతిపత్రం అందజేశారు. కలగర పంచాయతీలో చంద్రమ్మ చెరువుకు నీటినందించే కట్టువాగు, విస్సన్నపేట షాదీఖానా వద్ద, కందకం బజారులో ప్రధాన మురుగుకాలువ ఆక్రమణలకు గురయ్యాయన్నారు. కట్టువాగు సర్వే చేసి, ఆక్రమణలు తొలగించటం ద్వారా రైతులకు న్యాయం చేయాలని కోరటంతోపాటు, విస్సన్నపేటలో గతంలో ఏర్పాటు చేసిన కాలనీల్లో స్థలాలు పొందినవారి ఆధ్వర్యంలో కందకంబజారు ఆక్రమణలు ఉన్నాయన్నారు. అధికారులు వీరికి పట్టాలిచ్చేందుకు ఆలోచన చేయటం ద్వారా గ్రామానికి మరిన్ని సమస్యలు తలెత్తుతాయన్న విషయాన్ని గుర్తించాల్సిన అవసరం ఉందని ఆయన తన వినతిపత్రంలో కోరారు.

గ్రామీణులు అక్షరాస్యతే ప్రధాన లక్ష్యం

విశాలాంధ్ర-పమిడిముక్కల: గ్రామీణులు అక్షరాస్యతే ప్రధాన లక్ష్యం గా అందరం సమిష్టిగా పని చేయాలని ఉల్లాస్ జిల్లా కోఆర్డినేటర్ వై.జ్యోతి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉల్లాస్ పై అవగాహన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ జి.వి.రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి చదువు కి దగ్గరవ్వాలని సిగ్గు పడకుండా నేర్చుకోవాలని సూచించారు.ఎన్ఆర్జిఎస్ వివిఓ లు వివిటి లు నిరక్షరాస్యులను అక్షరాస్యులు చేయుటలో కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ డి.వెంకటేశ్వర రావు ఎపిఎం డి వెంకటేశ్వర్లు ఎపిఓ లక్ష్మారెడ్డి డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

గన్నవరం ఆర్టీసీ డిపోలో ఉద్యోగుల నిరసన

విశాలాంధ్ర-గన్నవరం : నేషనల్ మజదురు యూనియన్ అసోసియేషన్ రాష్ట్ర నేషనల్ మద్దూర్ పిలుపుమేరకు గన్నవరం ఆర్టీసీ డిపోలో ఉద్యోగులు మంగళవారం నిరసన చేపట్టారు పిఆర్సి కమిషన్ ఏర్పాటు పెండింగ్ డిఏలు ఖాళీ భర్తీ ప్రమోషన్ గ్రాడ్యుయేటివ్ చెల్లింపు గ్యారేజీ ఉద్యోగుల సమస్యలు వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గవర్నర్పేట టు డిపోలో లాలు లు సంస్థకు కేటాయించి కేటాయించనున్న జీఓను ఉపసంహరించుకోవాలన్నారు.

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

విశాలాంధ్ర-కూచిపూడి : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం కూచిపూడి శ్రీసిద్ధేంద్రజిల్లా పరిషత్

ఓరియంటల్ హైస్కూల్‌లో విద్యార్థినివిద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు అమ్మిరెడ్డి అనుపల్లవి భువనేశ్వరి ఆల్బెండజోల్ (400 ఎం జి) బిద్దలనువేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ కే రామాంజనేయులు, ఏఎన్ఎం. జి. సమిత, సి హెచ్ ఓ కే దివ్య, ఆశ వర్కర్ శ్యామల తో పాటు పలువురుఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శారీరక పరిశుభ్రత, హ్యాండ్ వాష్ ఆవశ్యకత గురించి రక్తహీనత రాకుండా తీసుకోవాల్సిన పౌష్టకాహారం గురించి విద్యార్థులకు ఆరోగ్య సిబ్బంది వివరించారు.

'స్త్రీ శక్తి'తో మహిళలకు ఉచిత బస్సు : గోవర్ధన్

విశాలాంధ్ర-చల్లపల్లి : సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా స్త్రీ శక్తి పథకం పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు 15వ తేదీ నుంచీ అమలు చేయనున్నట్లు అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ నాయకులు బొబ్బా గోవర్ధన్ అన్నారు. సుపరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమం చల్లపల్లి మండల టీడీపీ ఆధ్వర్యంలో స్థానిక నారాయణరావు నగర్ కాలనీలో 67, 68 బూత్ల పరిధిలో మంగళవారం జరిగింది. గోవర్ధన్ టీడీపీ నేతలతో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పనితీరును తెలుసుకుని ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి తెలియచేశారు. ఏఎంసీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు. క్లస్టర్ ఇన్చార్జి మోర్ల శివ, యూనిట్ ఇన్చార్జిలు గుడివాక పుండరీకాక్షుడు, పఠాన్ జిలానీ, బూత్ ఇన్చార్జి అమీన్ బేగ్, ఏఎంసీ డైరెక్టర్ షేక్ ఇబ్రహీం, కోట సాయి, మేడికొండ రవిబాబు, హరీష్, బత్తుల సాయి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఘాతంతో లైన్‌మెన్ మృతి

విశాలాంధ్ర-వీరులపాడు: జయంతి గ్రామంలో మంగళవారం విద్యుత్ మరమ్మతులు చేస్తున్న సందర్భంలో విద్యుత్‌షాక్‌కు గురై లైన్‌మెన్ మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.. ఇన్చార్జి లైన్మెన్‌గా విధులు నిర్వహిస్తున్న నాయక్ మంగళవారం జయంతిలో విద్యుత్ మరమ్మతుల నిమిత్తం స్తంభంపైకి ఎక్కి మరమ్మతులు చేస్తుండగా విద్యుత్ ఘాతానికి గురై కిందపడి మృతి చెందినట్లు తెలిపారు.

'ఫ్లయింగ్ ఐసీయూ' ఎయిర్ అంబులెన్స్ ప్రారంభించాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : బెంగళూరుకు చెందిన ఎయిర్ అంబులెన్స్ సంస్థ అయిన ఐసీఏటీటీ, రాష్ట్రంలో ట్రామా కేర్ను మెరుగుపరచడానికి తన ఇంటిగ్రేటెడ్ హెలికాప్టర్ ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ ను ప్రారంభించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో చర్చలు ప్రారంభించింది. 'ఫ్లయింగ్ ఐసీయూ'లను అధునాతన ఐసీయూ మౌలిక సదుపాయాలు మరియు శిక్షణ పొందిన ఏరో-మెడికల్ బృందంతో కూడిన హెలికాప్టర్లు విమానాలనుఉపయోగిస్తుంది. ఇవి ముఖ్యంగా గ్రామీణ పాక్షిక-పట్టణ ప్రాంతాలలో, కీలకమైన గోల్డెన్ అవర్లోగా ప్రమాద స్థలంలోనే అత్యవసర సంరక్షణను అందిస్తాయి.

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక శాంతియుత పోరాటానికి మాలలు సిద్ధం కావాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా శాంతియుత పోరాటానికి మాలలు సిద్ధం కావాలని మాల మహానాడు అండ్ రాక్స్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఆర్.ఎస్ రత్నాకర్ పిలుపునిచ్చారు. మంగళవారం గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ దళితుల ఐక్యతపై చరిత్రలోనే మోడీ, బిజెపి చేసిన అతి పెద్ద దేశవ్యాప్త రాజకీయ కుట్ర జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు తుమ్మల ఫ్రాన్సిస్, కొప్పుల ప్రేమ్ బాబు, కాకర రవితేజ, కూసి కొండబాబు,నెల్లి సూరిబాబు, యమ్ముల సత్తిబాబు, దార నూకరాజు, కనికెళ్ల నాని, తదితరులు పాల్గొన్నారు.

సిద్ధార్థ మహిళా కళాశాలలో జాతీయ గ్రంథపాలకుల దినోత్సవం

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్ : సిద్ధార్థ అకాడెమి స్వర్ణోత్సవం పురస్కరించుకుని సిద్ధార్థ మహిళా కళాశాల లో గ్రంథాలయ ఎన్ఐఎల్ఐ క్లబ్ ఆధ్వర్యంలో సిద్ధార్థ మహిళా కళాశాల లో సందర్భంగా జాతీయ గ్రంథపాలకుల దినోత్సవము ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయ శాస్త్రంలోని ఆయన ప్రవేశపెట్టిన ఐదు సూత్రాలు గురించి వివరిస్తూ, వాటిని నేటికీ ప్రపంచంలోని ప్రతి గ్రంథాలయం మార్గదర్శక సూత్రాలుగా అనుసరిస్తున్నాయని డాక్టర్ వివిఎస్ ప్రిన్సిపాల్ కుమార్ తన ప్రసంగంలో తెలిపారు. డా. రంగనాథన్ కృషి వల్ల భారతదేశంలో గ్రంథాలయ వ్యవస్థ ఆధునికీకరణ, శాస్త్రీయ వర్గీకరణ పద్ధతులు, మరియు వృత్తిపరమైన గ్రంథపాలక సేవలు విస్తరించాయని ఆయన గుర్తుచేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన లొయోల కళాశాల గ్రంథపాలకుడు ప్రసాద్‌రావు డా. ఎస్.ఆర్. రంగనాథన్ సేవలను వివరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మరో విశిష్ట అతిథి ఠాగూర్ స్మారక గ్రంథాలయం గ్రంథపాలకురాలు కొల్లూరి రమాదేవి మాట్లాడుతూ గ్రంథాలయాలు జ్ఞానానికి నిలయాలుగాను, సంస్కృతికి ప్రతీకలు గాను ఉన్నాయి అని తెలిపారు. ఈ సందర్భంగా విశిష్ట అతిథులు ప్రసాద్ రావుని, కొల్లూరి రమాదేవి ని సత్కరించారు. ఈ కార్యక్రమమని గ్రంథపాలకులు మల్లిక, లతా పర్యవేక్షించగా, విద్యార్థులు పాల్గొన్నారు.

అశాస్త్రీయ విధానాలతో పర్యావరణ కాలుష్యం : ఏఓ మురళీకృష్ణ

విశాలాంధ్ర-చల్లపల్లి : అశాస్త్రీయ విధానాలతో రైతులకు పెట్టుబడి ఖర్చు పెరగటంతోపాటు పర్యావరణ కాలుష్యం, జీవజాతులకు ముప్పు వాటిల్లుతుందనీ, రైతులు శాస్త్రవేత్తలు.. వ్యవసాయశాఖ అధికారుల సూచనల మేరకు ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటించటం ద్వారా అనవసర ఖర్చులు తగ్గించుకోవాలని చల్లపల్లి మండల వ్యవసాయశాఖ అధికారి కె.మురళీకృష్ణ సూచించారు. చల్లపల్లి మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యం లో పురిటిగడ్డ, నడకుదురు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వరి పంటలో ఎరువుల యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించారు. మొదట దఫాలో పైపాటుగా ఒక ఎకరాకు 25 కిలోల యూరియా, 25 కిలోల డిఏపి, 20 కిలోల పొటాష్ చొప్పున చల్లుకోవాలని తెలియచేశారు. కార్యక్రమంలో పురిటిగడ్డ ఎంపీటీసీ రాజులపాటి అంకమ్మ, వీఆర్వో బేబి, వీఏఏలు నాగబాబు, రేవతి, రైతు పెద్దలు పరుచూరి సురేష్, దేవభక్తుని గోపాలకృష్ణ, చంద్ర రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, PADMAJA KUMARI KOTU, (Old Name), W/o. KOTU VENKATESWARA RAO, resident of D No 54-14/6-2, Road No 12, Plot No 16, Bharathi Nagar, Vijayawada 520008, AP. I have changed my name as KOTU PADMAJA (New Name), W/o KOTU VENKATESWARA RAO, hereafter my name is known as KOTU PADMAJA (New Name), W/o KOTU VENKATESWARA RAO.

సీపీఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తిరువూరు: ఈ నెల 20 నుంచి 25వ తేదీ వరకు ఒంగోలులో నిర్వహించనున్న సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ తిరువూరు నియోజకవర్గ సమితి పిలుపునిచ్చింది. స్థానిక సుంకర వీరభద్రరావు భవన్లో మంగళవారం సీపీఐ పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్ అధ్యక్షత నిర్వహించిన విలేకరుల సమావేశంలో మహాసభల వివరాలు వెల్లడించారు. ఈసంరద్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్ మాట్లాడుతూ ఈనెల 20 నుంచి 25వ తేదీ వరకు ఒంగోలులో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర మహాసభలకు ప్రాముఖ్యత ఉందని, భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల కాలంలోకి అడుగిడిన తరుణంలో ఈ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయటం కోసం తిరువూరు నియోజకవర్గ నాలుగు మండలాల నుంచి కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు, పార్టీ సానుభూతిపరులు పెద్దఎత్తున పాల్గొని సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు, తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి ఎస్కే నాగుల్ మీరా, ఎన్టీఆర్ జిల్లా కౌలు రైతుల అధ్యక్షుడు మేకల డేవిడ్, విస్సన్నపేట మండల కార్యదర్శి ఎం త్యాగరాజు, తిరువూరు మండల కార్యదర్శి నృసింహాద్రి వనమాలి, ఏఐటీయూసీ తిరువూరు నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్.కె మీరా (కార్పెంటర్), ఏఐవైఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే సుభాని, తిరువూరు నియోజకవర్గ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ అవగాహన

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ వి ఎస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల బోటనివిభాగం ఆధ్వ ర్యంలో మంగళవారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీ.హెచ్.సి. కమ్యూనిటీ హెల్త్ఆఫీసర్ నీలిమ మాట్లాడుతూ ఒకటి నుంచి 14 సంవత్సరాల వయస్సు గల పిల్లలు నులిపురుగుల బారిన పడే ప్రమాదం ఉందని, దీని మూలంగా రక్తహీనత, పోషకాహార లోపం, మానసిక, మరియు శారీరిక అభివృద్ధి కోల్పోతారని పేర్కొన్నారు. ఈ సమస్య ఎదుర్కోవటానికి ఒకటి నుంచి 19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికి మధ్యాహ్న భోజనం అనంతరం ఆల్బెండజోల్ మందు బిళ్ళలనుఅందజేసి నమిలిమింగాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాధవి, బోటని అధ్యాపకులుడాక్టర్ ఎం అనిల్, అధ్యాపకులు బి శివ నాగేశ్వరరావు డాక్టర్ ఎం సుందర్ రావు డాక్టర్ సిహెచ్ ఆనంద్ కుమార్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులకు చేతుల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు.

నేడు మండలపరిషత్ సమావేశం

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండలపరిషత్తు సర్వసభ్య సమావేశం ఈనెల 13వ తేదీన ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షి అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో సిహెచ్.ప్రసాద్ తెలిపారు. ఆరోజు మధ్యాహ్నం 2గంటలకు స్థానిక వెలుగు సమావేశమందిరంలో ఈ సమావేశం జరుగుతుందన్నారు. అన్ని శాఖల అధికారులు, సభ్యులు, సర్పంచులు, పీఏసీఎస్ అధ్యక్షులు ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరవ్వాలని ఆయన కోరారు.

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

విశాలాంధ్ర-పమిడిముక్కల: విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని పమిడిముక్కల ప్రధానోపాధ్యాయులు వై.దుర్గా భవాని అన్నారు.మంగళవారం పమిడిముక్కల హై స్కూల్ లో ఎంపిడిఓ జి.రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు నులిపురుగులు మాత్రలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థుల కు అత్యున్నత విద్యను అందించడమే లక్ష్యం మని విద్యతో పాటు విలువలు నేర్పడం అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మీఓ 2 శ్రీనివాస్ డా,అఖిల డా,సాయిరా వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర - జగ్గయ్యపేట : పట్టణంలోని కోదాడ రోడ్డు లో గల పిల్లలమర్రి భవన్ సమీపంలో అఖిల భారత విద్యార్థి సంఘం (ఏఐఎస్ఎఫ్) జెండా ఆవిష్కరణని మహ్మద్ అసదుల్లా చేతులు మీదుగా చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జూనెబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ 90 సంవత్సరాల చరిత్ర కలిగిన అఖిల భారత విద్యార్థి సంఘం (ఏఐఎస్ఎఫ్) దేశంలో విద్యార్థుల హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలు చేసి సాధించుకున్నారని, ప్రస్తుతం దేశంలో, రాష్ట్రంలోను విద్యార్థుల హక్కులను కాలరాస్తున్నారని, విద్యా వ్యవస్థలో పాఠ్య పుస్తకాలు మార్పు చేయడంతో భవిష్యత్తులో మంచి పౌరలను తీర్చిదిద్దాల్సిన వారిని, ఎటువైపు తీసుకెళ్తున్నారో నని ఆయన ఆరోపించారు. మంచి పౌరులుగా, విద్యా వ్యవస్థను బలోపేతానికి పటిష్ట పరచాడానికి, విద్యార్థుల హక్కులను కాపాడటానికి ఏఐఎస్ఎఫ్తో కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్నియోజకవర్గ కార్యదర్శి యస్.కె చంద్, నాయకులు యాకూబ్ పాషా, పి.నాగ గోపి, పి.శ్రీను, కె.ఆనంద్, సిహెచ్.వినయ్, సిహెచ్ ఆదిత్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కరిసే మధు, సీపీఐ మండల కార్యదర్శి మెటికల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వరిలో నైపుణ్యత ప్రదర్శన

విశాలాంధ్ర- ఘంటసాల : ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాలలో వరిలో నైపుణ్యత ప్రదర్శన కే వి కే శాస్త్రవేత్తల బృందం నిర్వహించారు. కేవికే సమన్వయ కర్త డా. డి.సుధారాణి మాట్లాడుతూ ఆలస్యంగా నాట్లు వేసే వరిలో కాండం తొలుచు పురుగు యాజ మాన్యంలో భాగంగా నాట్లు వేసుకునే ముందు నారు కొనలను త్రుంచి నాటుకోవాలని తద్వారా నారు మడి నుండి ప్రధాన పొలంకి పురుగు వ్యాప్తిని అరికట్టవచ్చు అ న్నారు. ప్రస్తుత కాలంలో వరిలో ఆకుల అంచుల నుండి పసుపు రంగు నీటి డాగు మచ్చలు ఏర్పడి ఆకుల అంచుల నుండి ఎండి పోతున్నాయని నివారణకు పొటాష్ ఎరువులను మ్యూరేట్ ఆఫ్ పొటాష్ రూపంలో ఎకరానికి 20-25 కిలోలు చొప్పున రైతులు తప్పకుండా వేసుకోవాలన్నారు. సస్యరక్షణ శాస్త్రవేత్త రేవతి, సస్యపోషణ శాస్త్రవేత్త వెంకట లక్ష్మి పాల్గొన్నారు.

ఉత్సాహభరితంగా హర్ ఘర్ తిరంగ బైక్,సైకిల్ ర్యాలీ



విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : భారతీయ రైల్వేలు దేశ మౌలిక సదుపాయాలకు జీవనాడి మాత్రమే కాదు, పౌర బాధ్యత, దేశభక్తి విలువలకు మార్గదర్శకం కూడా అని డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం) మోహిత్ సోనాకియా కొనియాడారు. 2025 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడ డివిజన్ అధ్వర్యంలో మంగళవారం తిరంగ బైక్,సైకిల్ ర్యాలీని నిర్వహించింది. ముందుగా డిఆర్ఎం నేతృత్వంలో ప్రతిజ్ఞ చేయించి అనంతరం రైల్వే స్టేషన్ సమీపంలోని చారిత్రాత్మక క్లాక్ టవర్ నుండి తిరంగ బైక్ సైకిల్ ర్యాలీనిజెండా ఊపి ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ ఈ ర్యాలీ ఐక్యత, దేశభక్తి,దేశాన్ని కలిపి ఉంచే శాశ్వత స్వేచ్ఛా స్ఫూర్తికి నిదర్శనం అన్నారు.సమగ్రత,గర్వంతో దేశానికి సేవ చేయాలనే తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు. విజయవాడ రైల్వే స్టేషన్, డివిజనల్ కార్యాలయాలలో వాణిజ్య విభాగం ద్వారా తిరంగ ఎగ్జిబిషన్ గ్యాలరీలు,సెల్ఫీ బూత్లను సృజనాత్మకంగా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఏడిఆర్ఎం శ్రీనివాసరావు కొండా పాటు డివిజన్లోని అన్ని బ్రాంచ్ అధికారులు, రైల్వే ఉద్యోగులు, జాక్ అండ్ జిల్ స్కూల్,కేంద్రీయ విద్యాలయ స్కూల్ విద్యార్థులు.స్కౌట్స్ అండ్ గైడ్స్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఎరువుల షాపుల తనిఖీ

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం.సునీల్, గన్నవరం మండల వ్యవసాయ అధికారి కె.శివప్రసాద్ మంగళవారం గన్నవరం మండలంలోని ప్రైవేట్ ఎరువుల దుకాణదారులకు, ప్రైమరీ అగ్రికల్చర్ కోపరేటివ్ సొసైటీ సీఈఓలకు యూరియా పంపిణీపై సమావేశం నిర్వహించారు. పీఏసీఎస్లకు, మరియు ప్రైవేటు డీలర్లకు యూరియా సరుకు వచ్చిన వెంటనే మండల వ్యవసాయ అధికారికి తెలపాలని చెప్పారు. ఒకే రైతుకు ఎక్కువ కట్టలు ఇవ్వకుండా రైతుల సాగు విస్తీర్ణాన్ని బట్టి సాధ్యమైనంతవరకు ఎక్కువ మంది రైతులకు యూరియా అందే విధంగా ఇవ్వాలని చెప్పారు. ఏ రైతులకు ఎంత యూరియా పంపిణీ చేశారో రైతుల జాబితాను సంబంధిత మండల వ్యవసాయ అధికారికి తెలపాలని చెప్పారు. ఎరువులు పంపిణీ చేసేటప్పుడు ఎప్పటికప్పుడు అమ్మకపు వివరాలను ఈ పోస్మిషన్లో ఆన్లైన్ చేయాలని అన్నారు. రైతులు గుళికల రూపంలో ఉన్న యూరియానే కాకుండా నానో యూరియా కూడా వాడుకోవచ్చు అన్నారు. నానో యూరియా వాడు కంపె రైతులకు అవగాహన కల్పించాలి అన్నారు. యూరియా ఎరువును అధిక ధరకు అమ్మిన లేదా కృత్రిమ కొరత సృష్టించినా కఠిన చర్యలు తీసుకుంటామని శివప్రసాద్ హెచ్చరించారు.

సొసైటీల ద్వారా యూరియా పంపిణీ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వమండలంలోని 6 పిఏసిఎస్ సొసైటీలతో రైతులకు యూరియా రెండవ విడత విక్రయాలను మొవ్వ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సూరపనేనిశ్యామల ప్రారంభించారు. శ్రీ వేణుగోపాల పిఏసిఎస్తో ఒక రైతుకు ఎకరానికి అరకట్ట చొప్పున ఎమ్మార్పీ ధరకు అందజేశారు.మొవ్వ సొసైటీకి 30 టన్నులు, కోసూరు, కాజ సొసైటీలకు 10 టన్నుల చొప్పున,అవురుపూడి అయ్యంకి చినముత్తేవి సొసైటీలకు 20 టన్నుల చొప్పున విడుదల కాగా అధికారులు పరిశీలించారు. మొవ్వలో జరిగిన పంపిణీ కార్యక్రమంలో ఏవో బి సురేష్ బాబు నాయక్, వి ఏ ఏ గుంటూరుడయాన, రైతులకు పాల్గొన్నారు.

నులిపురుగులను దినోత్సవం

విశాలాంధ్ర-ఘంటసాల : మండల పరిధిలోని తెలుగురావు పాలెంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంలో భాగంగా సెయింట్ జోసెఫ్ కాన్వెంట్ అంగన్వాడిలలో 185 మంది పిల్లలకు నులిపురుగులు మందులు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ రాచూరి ప్రసాద్ బాబు మాట్లాడుతూ పిల్లల ఎదుగుదలకు నులిపురుగులు అవరోధాలని ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ప్రతి ఒక్కరు నులిపురుగులు నిర్మూలన కొరకు మందులు వాడలన్నారు. పిల్లలు పరిశుభ్రంగా ఉండాలని, చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలన్నారు. ఏఎన్ఎం నీలిమ ఎమ్ ఎల్ హెచ్ పి కృష్ణవేణి ఆశా వర్కర్ మీనా రాణి అంగన్వాడి టీచర్లు ఆయాలు మరియు పిల్లలు పాల్గొన్నారు.

క్విట్ ఇండియా అమరవీరుల సంస్మరణ దినోత్సవం

విశాలాంధ్ర-తెనాలి : పురపాలక సంఘం ఆధ్వర్యంలో రణరంగచౌక్‌లో క్విట్ ఇండియా అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. ముందుగా రణరంగ చౌక్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేసి అమర వీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్విట్ఇండియా ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన వారి స్ఫూర్తిని కొనసాగించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్మాగాంధీ పిలుపు మేరకు 1942 ఆగస్టు 12న తెనాలిలో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో ఏడుగురు ఉద్యమకారులు అమరులయ్యారని గుర్తుచేశారు. మాజేటి సుబ్బారావు, సిరిగిరి లింగం, భాస్కరుని లక్ష్మీ నారాయణ, తమ్మినేని సుబ్బారెడ్డి, గాలి రామ కోటయ్య, ప్రయోగ రాఘవయ్య, జాస్తి అప్పయ్యలు తమ ప్రాణాలనర్పించారని వారికి ఘననివాళు లర్పించారు. క్విట్ ఇండియా ఘటన జరిగిన 17 సంవత్సరాల తరువాత అమరవీరుల జ్ఞాపకార్థం వారి ప్రాణాలు కోల్పోయిన చోటే ఏడు స్థూపాలు, ఒక విగ్రహాన్ని నిర్మించారన్నారు. ఆ ప్రదేశానికి రణరంగ చౌక్ అని పేరు పెట్టారని చెప్పారు. అనంతరం వివిధ రంగాల్లో ప్రజా సేవలు అందిస్తున్న తెనాలి డిఎస్పీ జనార్ధనరావు, స్వాతంత్ర్య సమరయోధుడు షేక్ అబ్దుల్ వహాబ్ కోడలు నూర్జహాన్, హెల్పింగ్ సోల్జర్స్ ప్రతినిధి ఇనయతుల్లా తదితరులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సంజనాసింహ, తెనాలి తహశీల్దార్ గోపాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ యం.లక్ష్మీపతిరావు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, అత్తోట నాగమణి, నన్నపనేని రాజకుమారి, 32వ వార్డు కౌన్సిలర్ పేరం సంజీవరెడ్డి, పట్టణ ప్రజలు విశేషంగా పాల్గొన్నారు. విద్యార్థులు ర్యాలీగా రణరంగచౌక్ చేరుకుని జోహార్లర్పించారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



విశాలాంధ్ర-పెదకాకాని : అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 17 చెక్కుల ద్వారా రూ.9,96,060ల మొత్తాన్ని పెదకాకాని మండలంలోని లబ్ధిదారులకు పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, లబ్ధిదారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర-ఫిరంగిపురం : నులి పురుగుల నివారణలో భాగంగా స్థానిక దీనాపూర్ డాక్టర్ రంజన్ బాబు కమ్యూనిటీ జూనియర్ కళాశాలలో నుదురుపాడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది. హెల్త్ సూపర్‌వైజర్ షేక్ రహమాన్, సీహెచ్ఓ వెంకటరమణ, ఆర్‌సీజేసీ కళాశాల ప్రిన్సిపాల్ డి.సుదర్శన్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

మట్టి ఖర్చులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-మంగళగిరి : నిడమర్రు గ్రామానికి చెందిన కట్టెపోగు చిన్న ఆరోను(85) మంగళవారం మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని ఉయ్యూరు నరేంద్ర రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. శ్రీ ఉయ్యూరు నాగిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి ఉయ్యూరు నరేంద్ర రెడ్డి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయంగా రూ.5 వేలు అందజేశారు. ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంఠం బుల్లి రెడ్డి, కె.వంశీ, కె.నీలాంబరం, ముసలయ్య, ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పౌరుడు దేశభక్తి కలిగి ఉండాలి: ఉమా శంకర్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రతి పౌరుడు దేశభక్తి కలిగి ఉండాలని ప్రముఖ సీనియర్ గైనకాలజిస్ట్, గుంటూరు తూర్పు బీజేపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్ పిలుపునిచ్చారు. మంగళవారం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు గుంటూరు తూర్పు నియోజకవర్గం 14వ మండలం కొత్తపేటలోని డాక్టర్ ఉమా శంకర్ కార్యాలయంలో 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉమా శంకర్ మాట్లాడుతూ 2047 నాటికి మన దేశం ప్రపంచ దేశాలలోనే నెంబర్-1 స్థానంలో నిలబెట్టేందుకు ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు విశేష కృషి చేస్తున్నట్లు తెలిపారు. సుంకంపై జరిగే పోరాటంలో మోదీకి పూర్తిగా మద్దతు తెలుపుతున్నట్లు చెప్పారు. తొలుత జాతీయ జండాలతో ర్యాలీగా బయలుదేరి నాజ్ సెంటర్ సర్కిల్‌లో ఉన్న మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి, స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు సురేష్ కుమార్ జైన్, దేసు సత్యనారాయణ, నారాయణ రెడ్డి, మండల అధ్యక్షులు మలిశెట్టి పవన్ కుమార్, మండల పదాధికారులు దేవిశెట్టి బాబురావు, మైలవరపు ప్రవీణ్, జూలకంటి సుబ్రహ్మణ్యం, తల్లం మనోజ్, వేమూరి అనిల్ పాల్గొన్నారు.

ఎన్‌సీసీ విద్యార్థులకు 'బి' సర్టిఫికెట్లు పంపిణీ

విశాలాంధ్ర-పెదనందిపాడు : స్థానిక పీఏఎస్ కళాశాలలో ఎన్‌సీసీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు 23వ ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సీసీ కార్యాలయ హవల్దార్ దీపక్ మంగళవారం సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గుర్రం వీరరాఘవయ్య మాట్లాడుతూ విద్యార్థులు వివిధ రంగాలలో ఉద్యోగాలు పొందడానికి సర్టిఫికెట్లు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్‌సీసీ అధికారి డాక్టర్ పాతూరి శ్రీనివాస్, అధ్యాపకేతర సిబ్బంది ప్రవీణ్, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర-పెదనందిపాడు : మండల వ్యాప్తంగా ఉన్న వివిధ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న విద్యార్థులకు మంగళవారం మండల వైద్య శాఖ సీహెచ్ఓ ప్రసాద స్వామి, సిబ్బంది నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీచేశారు. స్థానిక కొత్తపాలెం మండల పరిషత్ పాఠశాలలలో జరిగిన పంపిణీ కార్యక్రమంలో ఎంఈఓ పి.జాకబ్ పాల్గొన్నారు.

నిస్వార్థ సేవ అభివృద్ధి సాధిస్తుంది: స్వర్ణలతాదేవి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఏ స్వార్థం లేకుండా పేద ప్రజల విద్యా ఆర్థిక సామాజిక అభివృద్ధే లక్ష్యంగా పనిచేసిన ఏ వ్యక్తి అయినా ఏ సంస్థ అయినా అభివృద్ధిని సాధిస్తుందని వెడ్స్ డైరెక్టర్ డా.ఎం.స్వర్ణ లతా దేవి అన్నారు. స్థానిక సంతోష్ నగర్ ఆర్నాల్డ్ పౌలస్ ఆడిటోరియంలో కార్డ్స్ సంస్థ గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన బాలబాటల అభివృద్ధి కార్యకర్తలకు ఉత్తమ బాల ఉపాధ్యాయ ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. కార్డ్స్ సంస్థ అధినేత డాక్టర్ పుల్లగూర రంజన్ బాబు పేదరికంలో నిరక్షరాస్యతతో మగ్గిపోతున్న దళిత, పేద వర్గాలు సమాజంలో అభివృద్ధి సాధించాలనే ఆలోచనతో అది బాలలతోనే సాధ్యమని భావించి, వారి ఆలోచనకు బాలబాట అని నామకరణం చేసి, సామాజిక అభివృద్ధికి బాలలు సాధనాలు అనే నినాదంతో, నాలుగు మాటల గల బాలబాటలో నాలుగు అంశాలతో కూడిన విద్యను అందించేందుకు తెలుగు రాష్ట్రాలలోనే కాక ఇతర రాష్ట్రాలలో కూడా బాల బాటలు 2000లోనే ఏర్పాటు చేశారన్నారు. ఆ బాల బాట ద్వారా పేదవారి పిల్లలకు ఉచిత విద్య అందించి, గురుకుల నవోదయ మోడల్ కస్తూరిబాయ్ గాంధీ పాఠశాలల్లో పిల్లలను చేర్పిస్తూ వారి భవిష్యత్తుకు మార్గం వేసేలా అభివృద్ధి కార్యకర్తలు పనిచేస్తున్నారని, జాతీయ స్థాయిలో కార్డ్స్ సంస్థ 6420 బాల బాటలు స్థాపించి, 1,92,600 మందికి ఉచిత విద్యనుదళిత పేద వర్గాలకు అందించడం అభినందనీయమని స్వర్ణలత దేవి అన్నారు. కార్డ్స్ సంస్థ డైరెక్టర్ కె.మేరీ మాట్లాడుతూ ఈ సంవత్సరం బాలబాటలలో ఉత్తమ శిక్షణ ఇచ్చి పోటీ పరీక్షలలో జాతీయ స్థాయిలో 20,986 సీట్లు సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, మోడల్ స్కూల్, కస్తూరిబాయి, నవోదయ, ఏపీ రెసిడెన్షియల్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో సీట్లు సాధించారని ఆమె అన్నారు. అనంతరం బాలబాట ఉత్తమ బాల ఉపాధ్యాయులకు అవార్డులను అందించారు. కార్డ్స్ జాయింట్ డైరెక్టర్ కె.పుష్పలత, డెప్యూటీ డైరెక్టర్స్ తాళ్లూరి అమర్ నాధ్, శ్రీనివాస్, సుబ్బా రావు, నాగేశ్వరరావు, సువర్ణ రాజు, అనిత పాల్గొన్నారు.

ప్రియాంక మరణం అత్యంత బాధాకరం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: కాపు, తెలగ, బలిజ సమైక్య జాయింట్ యాక్షన్ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు, సామాజిక పర్యావరణ వేత్త దాసరి రాము కుమార్తె దాసరి శేషసాయి ప్రియాంక అకాల మరణం అత్యంత బాధాకరమని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆవేదన వ్యక్తం చేశారు. నిరంతరం దైవ చింతనలో, సమాజ సేవలో గడిపే రాము ఇంట ఇంతటి విషాదం నెలకొనటం దురదృష్టకరమన్నారు. డాక్టర్ కోర్స్ చదువుతున్న శేషసాయి ప్రియాంక మరణవార్త తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురించేసిందని . ఆమె ఆత్మకు సద్గతి కలగాలని అయన భగవంతుడిని కోరుకున్నారు. దాసరి రాము కుటుంబానికి ఆళ్ళ హరి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేసారు.

విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి వీవర్స్ కాలనీ మునిసిపల్ హైస్కూల్లో మంగళవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఇందిరానగర్ యూపీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టీటీడీ ట్రస్ట్ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకి దేవి విద్యార్థులకు మాత్రలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ, పిల్లల ఆరోగ్యం మెరుగుపరచడం లక్ష్యంగా ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు నులిపురుగుల నివారణ కోసం ఈ కార్యక్రమం చేపడుతోందని తెలిపారు. హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ. అనూష విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎన్. బాబు, మలేరియా సబ్ యూనిట్ అధికారి ఏ. శ్రీమన్నారాయణ, హెచ్ఎం ఏ. వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రియాంక అకాల మరణం విషాదకరం: నిమ్మల

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కాపు, తెలగ, బలిజ, సమైక్య జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 18వ డివిజన్‌కు చెందిన దాసరి రాము కుమార్తె దాసరి శేష సాయి ప్రియాంక అకాల మరణం అత్యంత విషాదకరమని 18వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల వెంకట రమణ మంగళవారం ఒక ప్రకటనలో విచారం వ్యక్తంచేశారు. ప్రియాంక ఆత్మకు శాంతి చేకూరాలని, రాము మనోధైర్యాన్ని కూడగట్టుకుని పుత్రిక వియోగం నుంచి కోలుకోవాలని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు చెప్పారు.

నేడు బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్‌కు భూమిపూజ

విశాలాంధ్ర-తుళ్లూరు : రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు సమీపంలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి, ఇండో-అమెరికన్ రీసెర్చ్ సెంటర్ నిర్మాణానికి బుధవారం భూమిపూజ జరగనుంది. సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, గుంటూరు ఎంపీ, కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ పాల్గొంటారు. 2014-19లో టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆసుపత్రి నిర్మాణానికి 15 ఎకరాలు కేటాయించగా, అనంతరం వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టు నిలిచిపోయింది. తాజాగా కూటమి ప్రభుత్వం మరో 6 ఎకరాలు కేటాయించడంతో మొత్తం 21 ఎకరాల్లో ఆసుపత్రి నిర్మాణానికి మార్గం సుగమమైంది. హైటెన్షన్ విద్యుత్ లైన్లు అడ్డుగా ఉండటంతో, బాలకృష్ణ విజ్ఞప్తి మేరకు సీఆర్‌డీఏ అధికారులు ట్రాన్స్‌కోకు లేఖ రాసి వాటిని తొలగించారు. ఆగస్టు 2న బాలకృష్ణ స్వయంగా నిర్మాణ స్థలాన్ని పరిశీలించి, 13వ తేదీన భూమిపూజ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. భూమిపూజ ప్రదేశాన్ని మంగళవారం తుళ్లూరు డీఎస్పీ మురళీకృష్ణ, సీఐ కె.శ్రీనివాసరావు తదితర అధికారులు పరిశీలించారు. అనంతరం తుళ్లూరు అయ్యన్న చెరువు ఒడ్డున టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహాన్ని ఆవిష్కరించున్నారు. బాలకృష్ణ, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ పాల్గొన్ననున్నట్లు తుళ్లూరు మండలం తెలుగు యువత అధ్యక్షులు మూల్పూరి నరేష్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాటా అప్పారావు తెలిపారు.

చెస్ పోటీల్లో భాష్యం విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: భాష్యం విద్యార్థులు చదువులోనే కాకుండా ఇతర రంగాల్లో సైతం తమ ప్రతిభను కనబరుస్తూ ఉన్నతంగా రాణిస్తున్నారని భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు. మంగళవారం భాష్యం మెయిన్ క్యాంపస్‌లో చదరంగంలో విశేష ప్రతిభ కనబరిచిన భాష్యం జూనియర్ కళాశాల విద్యార్థిని ఆమంచి నాగశివసాయిదివ్యను అభినందించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ క్నైట్స్ కాస్టిల్ చెస్ అకాడమీ వారిచే అమరావతి లాంలో ఈ నెల 10వ తేదీన నిర్వహించిన ఓపెన్ అండ్ గరల్స్ చెస్ ఛాంపియన్ షిప్-2025 చదరంగపు పోటీల్లో అండర్ 16 బాలికల విభా గంలో నాగశివసాయిదివ్య రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతిని కైవసం చేసుకుందన్నారు. భవిష్యత్‌లో ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

యాంటీ డ్రగ్స్, ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - వినుకొండ : పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, వినుకొండ సీఐ శోభన్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని రాధా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు యాంటీ డ్రగ్స్, యాంటీ ర్యాగింగ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సమీర్ భాష, సత్యనారాయణ పాల్గొని విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించారు. డ్రగ్స్‌కు బానిసలైతే భవిష్యత్తు ఎలా నాశనమవుతుందో, కుటుంబాలు ఎలా చిన్నాభిన్నం అవుతాయో తెలిపారు. అలాగే ర్యాగింగ్ అనేది చట్టరీత్యా నేరమని, దీనివల్ల విద్యార్థుల మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని చెప్పారు. ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు చదువుపై దృష్టి సారించి, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాధా డిగ్రీ కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

విశాలాంధ్ర-దాచేపల్లి : ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ భాస్కర్ యువతను హెచ్చరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్, మాదక ద్రవ్యాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఎస్సై పాపారావు, కళాశాల ప్రిన్సిపాల్ టీజే చంద్రశేఖరబాబు, అధ్యాపకుడు వెంకటేశ్వర్లు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులతో పాటు పలువురు పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర-దాచేపల్లి : జాతీయ నులి పురుగుల నివారణలో భాగంగా ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో విద్యార్థులకు మంగళవారం పంపిణీ చేశారు. దీనిలో భాగంగానే కేసానపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో డీఎల్‌డీఓ గబ్రూనాయక్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ దేవరపల్లి వీరయ్య మాత్రలు మింగించారు. దాచేపల్లి ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో కూడా ఈ కార్యక్రమం నిర్వహించారు. పీహెచ్‌సీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏఈఓలు బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-దుర్గి : మండలానికి ఇరువురు వ్యవసాయ విస్తరణాధికారులు (ఏఈఓలు) ఉద్యోగ బాధ్యతలు స్వీకరించినట్లు మండల వ్యవసాయాధికారి వై.అమీర్ రెడ్డి మంగళవారం తెలిపారు. బొల్లాపల్లి మండలంలో పనిచేస్తున్న రంగా నాయక్ అడిగొప్పలకు డిప్యూటేషన్‌పై వచ్చారన్నారు. అదేవిధంగా ఈపూరు మండలంలో పనిచేస్తున్న కిశోర్ డిప్యూటేషన్‌పై ముటుకూరు వచ్చారని చెప్పారు. దీంతో ఇప్పటివరకు ఖాళీగా ఉన్న ఏఈఓల నియామకం భర్తీ అయినట్లు ఏఓ తెలిపారు.

విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు

విశాలాంధ్ర-దుర్గి : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మవరం ఎంపీపీ స్కూల్‌లో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు మింగించారు. వైద్యులు డాక్టర్ భానుప్రకాష్ ప్రతి సంవత్సరం రెండుసార్లు ఆల్బెండజోల్ టాబ్లెట్లు తప్పనిసరిగా వేసుకోవాలన్నారు.

PIDUGURALLA MUNICIPALITY

E - Procurement Notice

Tender Notice No.669/2025-26/E1, Dt.12-08-2025

1	15th FC and General Funds/Special Grant No. of Works/ Value	09 Nos / Rs.148.20 lakhs
2	Bid Document Download Starting Date & Time	12-08-2025 at 01:00 P.M
3	Bid Document Download End Date & Time	26-08-2025 at 03:00 P.M
4	Bid Submission Closing Date & Time	26-08-2025 at 04:00 P.M
5	Commercial Bid Opening Date & Time	26-08-2025 at 04:01 P.M

E-Tender Website : http//tender.apeprocurement.gov.in/

E-Mail ID for clarifications / Communication pdrl_mplty@yahoo.com

Sd/-I.Srinivasulu, Commissioner,
Piduguralla Municipality : PIDUGURALLA

ఆధునిక వ్యవసాయంతోనే ఆర్థిక ప్రగతి

- 14 వేల ఎకరాల్లో పండ్ల తోటలు సాగు చేయించాలి
- 19న జరిగే కిసాన్ మేళాను జయప్రదం చేయాలి
- చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

విశాలాంధ్ర - వినుకొండ : ఆధునిక వ్యవసాయంతోనే రైతు ఆర్థిక ప్రగతి సాధ్యమని, ఉద్యాన పంటల సాగు దిశగా రైతుల్లో అవగాహన పెంపొందించి ప్రోత్సహించాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు కోరారు. మంగళవారం ఏనుగుపాలెం రోడ్డులోని వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగిన ఫెర్టిలైజర్స్ డీలర్లు, సహకార సంఘాల సీఈఓల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రైతు ఆర్థిక ప్రగతి ద్వారానే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. వినుకొండ వ్యవసాయ ఆధారిత ప్రాంతమని, రైతు ఆదాయం వచ్చే పంటల సాగు చేసినప్పుడు నియోజకవర్గం ఆర్థిక ప్రగతి వైపు పయనిస్తుందన్నారు. మన ప్రాంతంలో 1.30 లక్షల ఎకరాలు సాగు భూమి ఉందని, దానిలో ఈ ఏడాది 14వేల ఎకరాల్లో పండ్ల తోటల సాగుకు ప్రోత్సహించాలని కోరారు. పండ్ల తోటల సాగుతో ఎకరాకు లక్ష రూపాయలు ఆదాయం పొందవచ్చని, ఉద్యాన సాగు పంటలకు ప్రభుత్వం డ్రిప్ ఇరిగేషన్, రాయితీలు అందిస్తుందని రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతు ఆర్థిక ప్రగతికి బాటలు వేసేందుకు ఈనెల 19వ తేదీన వినుకొండ మార్కెట్ యార్డులో మెగా కిసాన్ మేళ జరుగుతుందని, ఆధునిక వ్యవసాయం- ఆర్థిక ప్రగతి అనే అంశంపై రైతులకు అవగాహన సదస్సు జరుగుతుందని, ఆచార్య ఎన్జీ రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ నుంచి సైంటిస్టులు హాజరై సలహాలు సూచనలు ఇవ్వనున్నట్లు తెలిపారు. మెగా కిసాన్ మేళాకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు, పల్నాడు జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవి, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, కలెక్టర్ పాల్గొంటారని తెలిపారు. కావున నియోజకవర్గంలో రైతులు వేలాదిగా తరలివచ్చి లాభసాటి వ్యవసాయంపై శాస్త్రవేత్తలు చేసే సూచనలు, సలహాలు పాటించి పండ్ల తోటల సాగుపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. 19న జరిగే మెగా కిసాన్ మేళ సభా ప్రాంగణ స్థలాన్ని మంగళవారం జీవీ ఆంజనేయులు పరిశీలించి ఏర్పాట్లు తడితగతన పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, ప్రజా ప్రతినిధులు, ఫర్టిలైజర్స్ అసోసియేషన్ నాయకులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సాగర్ డ్యామ్‌పై హర్ ఘర్ తిరంగా

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ భద్రతా దళాల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సీఐఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ గిరీష్ భట్ ఆధ్వర్యంలో భద్రతా బలగాలతో పాటు విద్యార్థులు జాతీయ జెండాలు చేతబట్టుకొని సాగర్ డ్యామ్‌పై భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. అనంతరం ర్యాలీగా విజయపురిసౌత్ కాలనీలో తిరిగారు. అనంతరం మానవహారంగా ఏర్పడ్డారు. సీఐఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ గిరీష్ భట్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమరులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అమరుల త్యాగంతోనే నేడు దేశంలో మనమంతా స్వేచ్ఛాయుత జీవనం కొనసాగిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఆర్జేసి, ఏపీఆర్డీసీ, ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

విశాలాంధ్ర-రొంపిచర్ల : స్థానిక చెరువు కట్ట సెంటర్‌లో మంగళవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సరికొండ తిమ్మరాజు మాట్లాడుతూ ఓబీసీ రిజర్వేషన్లకు పార్లమెంట్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టి ఆమోదించి చట్టబద్ధత కల్పించటం హర్షణీయమని అన్నారు. కులగణనకు కూడా పార్లమెంట్‌లో ఆమోదించటం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ విధంగా ఓబీసీ రిజర్వేషన్లకు, కులగణనకు చట్టబద్ధత కల్పించిన మోదీ బీసీల పాలిట దేవుడని అన్నారు. అదే విధంగా బీసీ రక్షణ చట్టమును కూడా ఆమోదించి రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల నాయకులు పిడెం హుస్సేన్, కంభంపాటి వెంకయ్య, వీరయ్య, ముక్కుడాల శ్రీనివాసరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పేదల ప్రాణాలను కాపాడుతున్న సీఎంఆర్ఎఫ్

విశాలాంధ్ర - వినుకొండ : కూటమి పాలనలో వేలాది మంది పేద కుటుంబాలను సీఎం సహాయనిధి ఆదుకొని ప్రాణాలు కాపాడుతున్నదని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆయన కార్యాలయంలో బాధితులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గతంలో మరే ప్రభుత్వం ఇవ్వనంతస్థాయిలో సీఎం చంద్రబాబు నాయుడు సీఎంఆర్ఎఫ్ ద్వారా నిధులు కేటాయించి బాధిత పేద కుటుంబాలను ఆదుకుంటున్నారని అన్నారు. అనారోగ్యం బారిన పడి ఎన్టీఆర్ వైద్య సేవ వర్తించని పేదలకు సీఎం సహాయ నిధి అండగా నిలుస్తుందన్నారు. గత వైసిపి ప్రభుత్వం 5 ఏళ్లలో 450 కోట్లు సీఎంఆర్ఎఫ్ కి ఖర్చు చేస్తే, 14 నెలల కూటమి పాలనలో రాష్ట్రవ్యాప్తంగా అనారోగ్య బారిన పడిన వేలాదిమంది బడుగు బలహీన వర్గాల పేదలను 500 కోట్ల సహాయంతో ఆదుకుందని తెలిపారు. వినుకొండ నియోజకవర్గంలో 733 మంది బాధితులకు 5 కోట్ల 18 లక్షలు ఇచ్చామని, మంగళవారం 89 మంది బాధిత కుటుంబాలకు 63 లక్షల 19వేలు సీఎం సహాయ నిధి చెక్కులు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలోజనసేన నాయకులు నాగ శ్రీనురాయల్, కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-ఈపూరు : యువత, విద్యార్థులు అందుబాటులో ఉన్న గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని, పుస్తక పఠనానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని గ్రంథాలయ అధికారి గంటా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఎస్ఆర్ రంగనాథన్ జయంతి సందర్భంగా మండల కేంద్రమైన ఈపూరు గ్రంథాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు, అధ్యాపకులు విద్యార్థులకు విద్యతో పాటు విజ్ఞానాన్ని అందించేందుకు కొంత సమయం పుస్తకాలు చదివించే విధంగా కృషి చేయాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తే ప్రతిభావంతులుగా తయారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

సమర్థవంతమైన నాయకత్వంతోనే సుస్థిర ప్రగతి: ప్రత్తిపాటి



విశాలాంధ్ర-చిలకలూరిపేట: బలమైన, సమర్థవంతమైన నాయకత్వంతోనే దేశమైనా... రాష్ట్రమైనా సుస్థిరప్రగతిని సాధించగలవని, అందుకు ప్రబల నిదర్శనం ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబుల సమర్థవంత పాలన, నాయకత్వపటిమేనని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మంగళవారం చిలకలూరిపేట పట్టణ వీధుల్లో 350 అడుగుల భారీ జాతీయ జెండాతో యువత జయజయ ధ్వానాలతో కోలాహలంగా సాగిన తిరంగా ర్యాలీని ఉద్దేశించి ప్రత్తిపాటి మాట్లాడారు. దేశవ్యాప్తంగా ప్రధాని మోదీ పిలుపుమేరకు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ ప్రతి భారతీయుడు గర్వించే కార్యక్రమమని, దేశ కీర్తిప్రతిష్ఠలు... శక్తిసామర్థ్యాలకు ఇది గొప్ప ప్రతీకని ప్రత్తిపాటి చెప్పారు. భిన్నత్వంలో ఏకత్వమైన భారతజాతి మొత్తం మోదీ నాయకత్వంలో ఒకే మాటపై నిలిచి ఉందని, దేశం మనకేం చేసిందని కాకుండా.. ప్రతి ఒక్కరూ తాము దేశానికి ఏంచేశామో గుండెలపై చేయి వేసుకొని ఆలోచించాలని ప్రత్తిపాటి సూచించారు. తిరంగా ర్యాలీలో యువతతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్న ప్రత్తిపాటి.. భారత్ మాతా కీ జై.. మేరా భారత్ మహాన్ .. నినాదాలతో ప్రజలను ఉత్తేజపరిచారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమల రవి, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బీజేపీ నాయకులు జయరామి రెడ్డి, గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జిలు మద్దిబోయిన శివ, ముల్లా కరిముల్లా, కొత్త కోటేశ్వరరావు, వివిధ హోదాలలో నాయకులు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ సిఐ రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యువత ప్రతిభాపాటవాలు మెరుగుపరచుకోవాలి : ప్రత్తిపాటి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: గ్రామీణ యువత తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని... విద్యతోపాటు ఇతర ప్రతిభాపాటవాలు పెంచుకుంటేనే అనుకున్న రంగాలలో రాణించగలరని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. రూరల్ మండలం మద్దిరాలలోని సాధినేని చౌదరయ్య కళాశాలలో ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి జాబ్ మేళాను ప్రారంభించిన అనంతరం ఆయన యువతీయువకుల్ని ఉద్దేశించి మాట్లాడారు. పరిస్థితులకు తగినట్టు ప్రతిభను పెంపొందించుకోవడంలో తెలుగువారే ముందుంటారని, ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలో ఎంతో ముందుచూపుతో ఐటీ రంగాన్ని ప్రోత్సహించి, తెలుగు యువత అపారమేధస్సును ప్రపంచానికి పరిచయం చేశారని తెలిపారు. ఇప్పుడు ఆయనే ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్), క్వాంటమ్ కంప్యూటింగ్, ఇతర సాంకేతికతను ప్రోత్సహిస్తున్నారన్నారు. ప్రపంచంలో భారతీయులకు ఒకప్రత్యేక గౌరవమర్యాదులన్నాయని, వారిలో తెలుగువారికి మరింత గుర్తింపు లభిస్తుందంటే కారణం.. మన మేధస్సు.. మనల్ని సమర్థంగా తయారుచేసే నాయకత్వమేనని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సాధినేని హనుమంతరావు, డైరెక్టర్ శివప్రసాద్, ఎంఈవో నర సింహారావు, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీ ముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, మాలెంపాటి సుబ్బారావు, గట్టినేని రమేష్, స్కిల్ డెవలప్మెంట్ జిల్లా నైపుణ్యాధికారి ఈ.తమ్మజీరావు, ఆడిషన్ అధికారి రామాంజనేయులు పాల్గొన్నారు.

జిల్లా వైద్యశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నరసరావుపేట: ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో రోగులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు వైద్యులకు సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ జిల్లా వైద్యశాలను ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్ బాబు మంగళవారం సందర్శించి ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య చికిత్సలను, సౌకర్యాలను పరిశీలించి, రోగులతో స్వయంగా మాట్లాడారు. రోగులకు సరైన వైద్య సేవలు అందుతున్నాయా లేదా అని ఆయన ఆసుపత్రి సిబ్బందితో చర్చించి వివరాలు తెలుసుకున్నారు. హాస్పటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, హాస్పటల్ సూపరింటెండెంట్ సురేష్, కూటమి నాయకులు పాల్గొన్నారు. ఆసుపత్రి సౌకర్యాలను మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

ముందస్తు జాగ్రత్తలతోనే పక్షవాతానికి అడ్డుకట్ట: డా.నటరాజ

న్యూరాలజిస్ట్ డాక్టర్ నటరాజ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మధుమేహ బాధితులు ముందస్తు జాగ్రత్తలతో రక్తంలో షుగర్ శాతంను, అధిక రక్తపోటును అదుపులో ఉంచుకోవడం ద్వారా ప్రమాదకర పక్షవాతానికి అడ్డుకట్ట వేయవచ్చని ప్రముఖ న్యూరాలజిస్ట్, నటరాజ్ న్యూరో కేర్ వ్యవస్థాపకులు డాక్టర్ పి.నటరాజ తెలిపారు. స్థానిక బ్రాడీపేటలోని ఎస్‌హెచ్ఓ సమావేశ మందిరంలో సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా 'మెదడు నరముల వ్యాధుల శాస్త్రీయ అవగాహన సభ-ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధుమేహం, అధిక రక్తపోటు బాధితులలో చాలా మంది బీపీ, షుగర్లను నియంత్రణలో ఉంచుకోనందున పక్షవాతానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక దీర్ఘకాల బాధితులు చాలా మంది న్యూరోపతికి గురవుతున్నారని చెప్పారు. సభాధ్యక్షులు డాక్టర్ టి.సేవకుమార్ మాట్లాడుతూ చాలా మంది ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రతి ఒక్కరూ వయ సుతో సంబంధం లేకుండా ఆరోగ్య పరిరక్షణపై దృష్టి సారించాలని కోరారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మెడికల్ క్యాంప్స్ చైర్మన్ టి.ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ వ్యాధుల నియంత్రణే లక్ష్యంగా స్పెషలిస్టులతో ఈ వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. సభలో పి.నిర్మలరాణి, మేకా రామారావు, సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

క్రిమిలేయర్ ఆదాయ పరిమితిని రూ.16 లక్షలకు పెంచాలి

విశాలాంధ్ర-మంగళగిరి : ఓబీసీ క్రిమిలేయర్ ఆదాయ పరిమితిని 2017లో రూ.8 లక్షలకు పెంచిన తర్వాత ఇప్పటివరకు సవరించకపోవడం అన్యాయమని, కనీసం రూ.16 లక్షలకు పెంచాలని ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు డిమాండ్ చేశారు. మంగళవారం మంగళగిరి పట్టణంలోని స్థానిక రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రిమిలేయర్ నిబంధన కారణంగా విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పూర్తిగా నిండకపోవడం, స్కాలర్‌షిప్‌లు, నిధుల కేటాయింపుల్లోనూ అన్యాయం జరుగుతోందని విమర్శించారు.

జాతీయ గ్రంథాలయ దినోత్సవం

విశాలాంధ్ర-దుర్గి : జిల్లా గ్రంథాలయ సంస్థ ఆదేశాల మేరకు శాఖా గ్రంథాలయంలో మంగళవారం జాతీయ గ్రంథాలయ దినోత్సవం(లైబ్రేరియన్ డే) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ శాస్త్రవేత్త ఎస్ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. అనంతరం గ్రంథాలయ అధికారి పి.వేణుగోపి మాట్లాడుతూ ఎస్ఆర్ రంగనాథన్ గ్రంథాలయాల శాస్త్రంలో చేసిన సేవలకు గాను 1957లో భారత ప్రభుత్వం ఆయనకు పద్మశ్రీ పురస్కారం అందించిందన్నారు. ఆయన జన్మదినంను జాతీయ గ్రంథాలయ దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు.

రాహుల్ గాంధీ అరెస్టుపై కాంగ్రెస్ నిరసన

విశాలాంధ్ర-మంగళగిరి : రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ మంగళగిరిలో కాంగ్రెస్ పార్టీ ర్యాలీ నిర్వహించింది. పట్టణ అధ్యక్షుడు కంతేటి జీవన్ సాగర్ నేతృత్వంలో మంగళవారం కాంగ్రెస్ కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ జరిగింది. అనంతరం బైఠాయించి బీజేపీ వ్యతిరేక నినాదాలు చేశారు. తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని, ఓటు హక్కును దోపిడీ చేసిందని, రాహుల్ గాంధీ అడిగిన ఐదు ప్రశ్నలకు ఈసీ సమాధానం ఇవ్వలేదని నేతలు విమర్శించారు. అరెస్టులను తీవ్రంగా ఖండించారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని పాటిబండ్ల గ్రామంలో ఆరేసీఎం పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై అల్లు రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని యువత చైతన్యం కావాలని ఆయన కోరారు. చెడు అలవాటులకు లోనై యువత తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని ఏఎస్ఐ వెంకటేశ్వర్లు అన్నారు. పాఠశాలల్లో ర్యాగింగ్ భూతాన్ని తరిమివేయాలని హెచ్చరించారు. మైనర్లు మోటార్ వాహనాలు నడపరాదని సూచించారు.

మండల టీడీపీ అధ్యక్షుడిగా కోడూరి

విశాలాంధ్ర-పెదనందిపాడు: మండల టీడీపీ నూతన అధ్యక్షుడిగా మండల పరిధిలోని పమిడివారిపాలెం గ్రామానికి చెందిన కోడూరి రఘురామారావు (రాంబాబు), పెదనందిపాడు గ్రామ అధ్యక్షుడిగా తిరిగి రావి శివరామకృష్ణయ్యలు ఎన్నికయ్యారు. ఈసంద ర్భంగా వారు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులును కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

CHANGE OF NAME

I, FIZZA BEGUM (Old Name), W/o. ANSAR HUSSAIN, Resident of Door No: 3/296, Nagalapanaja Street, Inagudurupeta, Machilipatnam, Krishna District - 521001, Andhra Pradesh. I have changed my name as FIZZA ANSAR (New Name) W/o. ANSAR HUSSAIN. Hereafter my name is known as FIZZA ANSAR (New Name) W/o. ANSAR HUSSAIN

CHANGE OF NAME

I, S.M. LAKSHMI MOPARTHI (Old Name), W/o. JONNALAGADDA SRINIVAS, Resident of Door No: 11-99, Tulluru, Guntur District - 522237, Andhra Pradesh. I have changed my name as JONNALAGADDA SITAMAHALAKSHMI (New Name) W/o. JONNALAGADDA SRINIVAS. Here after my name is known as JONNALAGADDA SITHMAHALAKSHMI (New Name) W/o. JONNALAGADDA SRINIVAS.

ఆర్కా హాస్పిటల్‌లో అందుబాటులో 'స్కాల్ప్ కూలింగ్ టెక్నాలజీ' మిషన్

- రాష్ట్రంలోనే తొలి మిషన్
- ప్రారంభించిన మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్వీ సుందరాచారి
- ఇదొక రీసెర్చ్ ఓరియంటల్ టెక్నాలజీ మిషన్
- ఖరీదు రూ.20 లక్షలు..

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : క్యాన్సర్ పేషంట్లకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఎక్కడా లేని 'స్కాల్ప్ కూలింగ్ టెక్నా లజీ' మిషన్‌ను గుంటూరులోని ఆర్కా హాస్పిటల్‌లో అందుబాటులోకి తీసుకురావటం శుభపరిణామమని గుంటూరు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్వి సుందరాచారి కొనియాడారు. మంగళవారం ఆయన హాస్పిటల్ డైరెక్టర్స్‌తో కలిసి మిషన్‌ను ఘనంగా ప్రారంభించారు. అనంతరం డాక్టర్ ఎన్వి సుందరాచారి మాట్లాడుతూ క్యాన్సర్ చాలా భయంకర మైన వ్యాధి అని, ఆ వ్యాధిని నిరోధించటంలో కీమోథెరపీ చాలా ముఖ్యమన్నారు. కీమోథెరపీ వల్ల జుట్టు రాలుతుందని, దీంతో ఆ పేషంట్ కుంగుబాటుకు లోనవుతారని పేర్కొన్నారు. ఈ నేపధ్యంలోనే ఆర్కా హాస్పిటల్ వారు కీమోథెరపీ వల్ల తల చర్మ ఉష్ణోగ్రతను నియంత్రించటం ద్వారా..అలాగే కీమోథెరపీ వల్ల కలిగే జుట్టు రాలడాన్ని ఈ మిషన్ తగ్గించటంతో పాటు తిరిగి జుట్టు పెరుగుదలకు దోహదపడుతుందన్నారు. రాష్ట్రా నికి.. ముఖ్యంగా గుంటూరు ప్రజలకు గర్వకారణమైన విషయమని డాక్టర్ సుందరాచారి తెలిపారు. ఈ మిషన్ ఖరీదు రూ. 20 లక్షలు అయినప్పటికీ పేషంట్ ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఎటువంటి ఛార్జ్ లేకుండానే ఈ మిషన్ వినియోగిస్తారని, ఇదొక రీసెర్చ్‌తో కూడిన సింపుల్ టెక్నాలజీ మిషన్ అన్నారు. ఈ మిషన్ ఏసీ లాంటిదని, ఒక క్యాప్ పెట్టి కూలింగ్‌ను సరఫరా చేయడం జరుగుతుందని, దీంతో 30 శాతం నుంచి 40 శాతం వరకు ఉష్ణోగ్రత తగ్గిస్తుందని, దీంతో రక్తప్రసరణ తగ్గి ఆ ఫోలికల్స్‌కి డామేజ్ కాకుండా చేయడం వలన హెయిల్ లాస్ కాకుండా ఉంటుందని చెప్పారు. ఇది పూర్తిగా రీసెర్చ్ ఓరియంటల్ టెక్నాలజీ మిషన్ అని, అన్ని దేశాల్లో దీనిపై పరిశోధనలు చేసి ఈ మిషన్‌ను వాడుకలోకి తెచ్చినట్లు చెప్పారు. సిటీస్కాన్.. అల్ట్రాసౌండ్ స్కాన్‌ల కంటే తక్కువ ఖరీదని పేర్కొన్నారు. క్యాన్సర్ పేషంట్లు విరివిగా ఈ మిషన్‌ను ఉపయోగించుకోవాలన్నారు. హాస్పిటల్ డైరెక్టర్, ప్రముఖ సీనియర్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రాజునాయుడు మాట్లాడుతూ నాన్ కార్పొరేట్ క్యాన్సర్ హాస్పిటల్ అయిన ఆర్కా హాస్పిటల్‌లో క్యాన్సర్ పేషంట్లకు నేడు ఆధునికంగా వస్తున్న వైద్య సేవల్లో భాగంగానే ఈ మిషన్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. ఈ మిషన్ వల్ల దాదాపు 80శాతం మంచి ఫలితాలు వెలువడుతున్నట్లు తెలిపారు. మెడికల్, పీడియాట్రిక్, హెమటో ఆంకాలజిస్ట్ డాక్టర్ పవన్ రాఘవ రెడ్డి మాట్లాడుతూ ఈ పరికరం వల్ల క్యాన్సర్ పేషంట్లకు జుట్టు రాలకుండా తగ్గిస్తుందని, తగ్గించడమే కాకుండా చికిత్స అనంతరం జుట్టు వేగంగా..ఆరోగ్యంగా పెరగానికి సహాయపడుతుందన్నారు. ఈ పరికరం వినియోగించుకున్నందు వల్ల క్యాన్సర్ పేషంట్లు తమ రూపాన్ని నిలబెట్టుకోవడం ద్వారా వారి ఆత్మవిశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ హేమంత్ మాకినేని, రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ హిమని తదితరులు పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

పల్నాడు జిల్లా, చిలకలూరిపేట పట్టణం కేవీరోడ్డుకు చెందిన గాత్రం వీరయ్య తండ్రి గాత్రం నాగయ్యకు చెందిన డాక్యుమెంట్లు పోయినవి. చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నా పేరుతో రిజిస్టర్ కాబడిన యడ్లపాడు మండలం, వంకాయలపాడు గ్రామ పంచాయితీ, ఉన్నవ రోడ్డులోని నివేశన ఖాళీస్థలం తాలుకు డాక్యుమెంటు లింకు దస్తావేజుల నంబర్ 3982/2006 లను తీసుకొని జులై 11వ తేదీ యడ్లపాడు మండల కార్యాలయం నుండి వంకాయలపాడు గ్రామపంచాయతీ కార్యాలయం వెళ్లుతుండగా మార్గమధ్యంలో దస్తావేజులు పోయినవి. దొరికిన వారు ఈ క్రింది ఫోన్ నెంబరుకు తెలియపరచగలరు. సెల్ : 9849922774.

సీపీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-ఫిరంగిపురం : గుంటూరు నగరంలో ఈ నెల 17, 18 తేదీలలో జరు గనున్న సీపీఐ జిల్లా మహాసభల సందర్భం గా జరిగే ప్రదర్శన, బహి రంగ సభలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా నాయ కులు పచ్చల సాంబశివరావు కోరారు. ఈ మేరకు తాడికొండ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఫిరంగిపు రంలో మహా సభల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ జిల్లా మహా సభలలో జిల్లా సమగ్రాభివృద్ధి కోసం భవిష్య త్తులో జిల్లా స్థాయి పోరాటాలు రూపొందిస్తామ న్నారు. దేశ సమైక్యత, సమగ్రత కోసం, విభజన హామీలు అమలు కోసం, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి కోసం, పారిశ్రామికాభివృద్ధి, విద్యార్థి, యువ త, శ్రామిక, మహిళ, దళిత, మైనారిటీల సమస్య లపై ఉద్యోగ ఉపాధ్యాయ, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వర్కర్ల సమ స్యల పరిష్కారం కోసం భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందించుకుని సమరశీల పోరాటాలకు సమాయత్తం అయ్యేందుకు మహా సభలు వేదిక కానున్నాయన్నారు. సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ల శివశంకర్ రావు మాట్లాడుతూ ఈ నెల 23, 24, 25 తేదీలలో ఒంగోలు నగ రంలో జరిగే సీపీఐ రాష్ట్ర 28వ మహాసభల ప్రద ర్శన, బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. జరుగనున్న గుంటూరు, ఒంగోలు మహా సభలకు పెద్దసంఖ్యలో ప్రజలు హాజ రయ్యేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వర రావు, ఉపాధ్యక్షులు గుర్రంకొండ సత్యానందం, నియోజకవర్గ కార్యదర్శి కంభంపాటి దేవునిదయ, మండల కార్యదర్శి షేక్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-తెనాలి : అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తెనాలి పట్టణంలో మంగళవారం శ్రీచైతన్య కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం వెంకటేశ్, మద్దినేని కిరణ్‌బాబు జెండా ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం మా జన్మహక్కు అని ఈ దేశాన్ని పాలిస్తున్న బ్రిటీష్ తెల్లదొరలను తరిమి కొట్టడం కోసం ఆవిర్భవించిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని కొనియాడారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంతంగా పోరాటం నిర్వహించి నేటికి 90 సంవ త్సరాలు కావస్తుందని తెలిపారు. విద్యార్థుల హక్కులు కాలరాస్తున్న జీవోలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యాసంస్థల్లోకి విద్యార్థి నాయకులు, రాజకీయ పార్టీలు అనుమతి లేదని తీసుకువచ్చిన జీవోలు ఎవరికోసం అని ప్రశ్నించారు. ప్రభుత్వం విద్యను పరిరక్షించాలని కోరారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన వారి చరిత్రను చెరిపివేసి దేశం కోసం బ్రిటీష్ వారికి తొత్తుగా పనిచేసిన వారి చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చడాన్ని తప్పుపట్టారు. విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ సమరశీల పోరాటాలు నిర్వహించేందుకు సిద్ధం కావాలని విద్యార్థిలోకానికి పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు గుండు శివ, కళ్యాణ్, శివయ్య, అఖిల్, యశ్వంత్ పాల్గొన్నారు.

సీపీఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-తెనాలి : సీపీఐ గుంటూరు జిల్లా 26వ మహాసభను జయప్రదం చేయాలని తెనాలి నియోజకవర్గ సీపీఐ సహాయ కార్యదర్శి తుంగా బాలస్వామి పిలుపునిచ్చారు. మంగళవారం కొల్లిపర మండలం, బొమ్మువానిపాలెం, అన్నవరం, హనుమాన్‌పాలెం గ్రామాల్లో విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 17,18వ తేదీలలో గుంటూరు జిల్లా సిపిఐ మహా సభలు జరుగుతాయని 17వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియం నుండి వేల సంఖ్యలో సభ్యులతో ప్రదర్శన జరుగుతుందని చెప్పారు. ప్రదర్శనలో డప్పుల వాయిద్యాలు, కోలాటం, చెక్కభజన, విచిత్ర వేషధారణలతో కార్మికులు కదంతో జరుగుతుందన్నారు. ఆ సభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, చిన తిరుపతయ్య, అరుణకుమార్, హనుమంతరావు తదితరులు ఉపన్యసిస్తారన్నారు. ప్రజలు తండోపతండాలుగా పాల్గొని సభలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు బొల్లిముంత కృష్ణ, గంగయ్య, అప్పయ్య, రామకోటి, నాగేశ్వరరావు, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలపై నిరంతర పోరు

విశాలాంధ్ర-మంగళగిరి : విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ పోరాటం సాగిస్తున్న ఏఐఎస్ఎఫ్ పాత్ర అపూర్వమని ఆ సంఘ మాజీ నాయకులు ఎస్‌కే సుభాని, సీపీఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ అభిప్రాయపడ్డారు. మంగళగిరి పట్టణంలోని సీపీఐ కార్యాలయం వద్ద మంగళవారం ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఏఐవైఎఫ్ శాఖ అధ్యక్షులు పాలెం నాసరయ్య ఆధ్వర్యంలో ముందుగా ఏఐఎస్ఎఫ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సీపీఐ కార్యాలయం నుంచి గౌతమ్ బుద్ధ రోడ్డు మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ జిందాబాద్, విద్యార్థుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్యఅతిథులుగా హాజరైన అన్నవరపు ప్రభాకర్, ఎస్‌కే సుభాని మాట్లాడుతూ విద్యార్థుల హక్కుల సాధనలో ఏఐఎస్ఎఫ్ నిరంతరంగా పోరాడుతున్నదని, స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘమని గుర్తుచేశారు. హాస్టల్ వసతులు మెరుగుపరచడం, పెండింగ్ స్కాలర్‌షిప్‌ల విడుదల చేయాలని, మెస్ కాస్మొటిక్ ఛార్జీలు తగ్గించడం వంటి డిమాండ్లు తీర్చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం నేత మృతి

నివాళులర్పించిన సీపీఐ శ్రేణులు

విశాలాంధ్ర-దాచేపల్లి : సీపీఐ సీనియర్ నాయ కుడు, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి, భూ పోరాట యోధుడు మీసాల యాకోబు(65) మంగళవారం మృతిచెందారు. గ్రామీణ మండలం కేసానపల్లి గ్రామానికి చెందిన పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేశారు. ఆయనకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. మండలంలోని పార్టీ నేతలు పలువురు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారిలో పార్టీ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణా రెడ్డి, మండల శాఖ కార్యదర్శి కొమెర వెంకట్రావు, ఏఐటీయూసీ గురజాల నియోజకవర్గ అధ్యక్షుడు వేముల వెంకటరెడ్డి, నాయకులు తెలనాకుల సత్యనారాయణ, బుర్రి కృష్ణారెడ్డి, పత్తిపాటి నాగరాజు, మురికిపూడి సర్వయ్య, కోటేశ్వరరావు, ఆనంద్ కుమార్, రాజశేఖర్, ముస్తఫా, రామయ్య, కొండలు తదితరులు ఉన్నారు.

కేఎల్‌యూలో అంతర్జాతీయ యువజనోత్సవం

విశాలాంధ్ర-తాడేపల్లి : కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలోని వాల్యూ ఎడ్యుకేషన్ సెల్, ఎఫ్ఈడీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజనోత్సవ వేడుకలను మంగ ళవారం ఘనంగా నిర్వహించారు. వక్తగా హాజరైన ప్రముఖ సైకాలజిస్ట్ జి.శ్రీనాథ్ మాట్లాడుతూ యువశక్తి దేశ అభివృద్ధికి ఎంతో అవసరమని, అలాంటి యువకులు చక్కని ప్రణాళికను వేసుకుని.. లక్ష్యం కోసం ప్రయ త్నించాలని తెలియజేసారు. పట్టుదలతో ప్రయత్నిస్తే అనుకున్న లక్ష్యాన్ని సాధిం చడం కష్టం కాదని తెలియజేసారు. మరొక సైకాలజిస్ట్ కిషోర్ మాట్లాడుతూ ప్రయత్నమే నిజమైన విజయమని, సమయాన్ని దుర్వినియోగ పరచకుండా.. ప్రతీదినం ప్రణాళిక బద్ధంగా ప్రయత్నిస్తే.. ఎటువంటి లక్ష్యమైనా.. మన సొంతం అవుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమానికి ప్రొ వైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ వెంకట్రామ్, డాక్టర్ రాజశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగం డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్, సైకాలజిస్టులు విజయరత్నం, రాజేశ్వరి, భాను హాజరయ్యారు.

విద్యార్థులకు అండగా ఉంటా: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-దాచేపల్లి: గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మంగళవారం నారాయణపు రంలోని బీసీ బాలుర వసతిగృహాన్ని సందర్శించారు. ఇటీవల ఇక్కడ చోటు చేసుకున్న ఘటనను తీవ్రంగా ఖండించారు. ఇటువంటి సంఘటనలు ఎక్కడా జరగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ ఘటనను ప్రతిపక్షం రాజకీయం చేయడం దురదృష్ట కరమన్నారు. ఇద్దరు విద్యార్థులను పరామర్శించారు. చెరో రూ.20 వేల ఆర్థిక సాయం చేశారు. అదేవిధంగా శ్రీనగర్ గ్రామంలో సుమంత్ కుమార్ అనే విద్యార్థి ఎంబీబీఎస్ చదువుకోవడానికి ఏటా రూ.50 వేలు ఇవ్వనున్నట్లు ప్రకటించి వెంటనే తొలి ఏడాదిలో భాగంగా తక్షణమే నగదు అందజేశారు. తొలుత ఈ హాస్టల్‌కు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ కూడా సందర్శించి పరిశీలించారు.

పులిచింతలకు 1,61,701 క్యూసెక్కుల నీరు విడుదల

విశాలాంధ్ర-రెంటచింతల: మండలంలోని సత్రశాల వద్ద నున్న నాగార్జున సాగర్ టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టు రిజర్వాయర్ 12 క్రస్ట్ గేట్ల ద్వారా, విద్యుత్ ఉత్పత్తి అనంతరం మొత్తం 1,61,701 క్యూసెక్కుల నీటిని పులిచింతలకు విడుదల చేసినట్లు ప్రాజెక్టు ఎస్ఈ వెంకటరమణ, ఈఈ సుబ్రమణ్యం మంగళవారం తెలిపారు. టెయిల్‌పాండ్ ప్రాజెక్టు రిజర్వాయర్ 12 క్రస్ట్ గేట్లు 2.5 మీటర్లు ఎత్తు ఎత్తి 1.58.756 క్యూసెక్కులు, రెండు యూనిట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి అనంతరం 7.945 క్యూసెక్కులు మొత్తం 1.61.701 క్యూసెక్కుల వరద నీటిని దిగువనున్న పులిచింతల ప్రాజెక్టు విడుదల చేస్తున్నట్లు వారు తెలిపారు. నీటి మట్టం ప్రాజెక్టు 75.50 మీటర్లకు గాను 75.41 మీటర్లకు నీరు చేరుకుందన్నారు. రిజర్వాయర్ లో గరిష్ట నీటి సామర్థ్యం 7.080 టీఎంసీలకు గాను ప్రస్తుతం 7.018 టీఎంసీలు నీరు నిల్వ ఉందన్నారు. టీఆర్సీ లెవల్ 59.11 మీటర్లకు చేరుకుందన్నారు. నాగార్జునసాగర్ నుంచి వచ్చే వరదను బట్టి దిగువనున్న పులిచింతలకు నీటిని విడుదల చేస్తామన్నారు.

బీసీలకు రక్షణ చట్టం ఎప్పుడు? : క్రాంతికుమార్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: వెనకబడిన తరగతు ల(బీసీల)పై రోజురోజుకూ దాడులు పెరిగిపోతున్నా యని, ఎన్నికల వాగ్దానం మేరకు కూటమి ప్రభుత్వం బీసీల రక్షణ చట్టం తక్షణమే అమలు జరపాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మర క్రాంతికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలు అణిచివేతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం అందరికీ హామీ సమానత్వాన్ని ఇస్తు న్నప్పటికీ, బీసీలు ఇంకా వివక్ష, దౌర్జన్యం, సామా జిక బహిష్కర ణకు గురవు తున్న నేపథ్యం లో, రాష్ట్ర ప్రభు త్వాలు ఒక చారిత్రక మైన రక్షణ చట్టాన్ని రూపొం దించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ చట్టం ద్వారా బీసీలపై జరిగే సామాజిక, ఆర్థిక, శారీరక అణిచివేతను నిరోధించడంతో పాటు, బాధితులకు న్యాయం, గౌరవం, పునరావాసం కల్పించేందుకు నూతన నిబంధనలు రూపొందించ బడ్డాయన్నారు. బీసీలకు రక్షణ చట్టం అమలు చేయాలని, బీసీలకు చట్టసభలలో 33శాతం, స్థానిక సంస్థలు-నామినేటెడ్ పోస్టులు-నామినేషన్ వర్క్స్ లలో 34శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. అలాగే బీసీ నిరుద్యోగుల కోసం ఎస్సీ ఎస్టీల వలెనే బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, ఉద్యోగుల ప్రమోషన్లలో కూడా రిజర్వేషన్లివ్వాలని వారు కోరారు. ఇంకా బీసీ గురుకుల విద్యాలయాలు, స్టడీ సర్కిల్లు ,వసతి గృహాలను సకల సౌకర్యాలతో, బీసీ విద్యార్థులకు నిర్మించాలని లేనిచో త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుతంగా నిరసనలు ధర్నాలు చేపడతామని క్రాంతి కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరు హనుమంతరావు పాల్గొన్నారు.

శ్రీ విఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో

శ్రీ లక్ష్మీ గణపతి హోమం

విశాలాంధ్ర - గుడివాడ : స్థానిక మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన మండపంలో సంకటహర చతుర్థి వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా నిర్వహించిన లక్ష్మీ గణపతి హోమ పూజల్లో 137మంది దంపతుల జంటలు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలు ముగిసిన అనంతరం హోమగుండంలో పూర్ణాహుతిని సమర్పించారు. లోక కళ్యాణార్థమే దేవస్థానంలో సంకటహర చవితి రోజున శ్రీ లక్ష్మీ గణపతి హోమ పూజలు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఈవో యార్లగడ్డ వాసు తెలిపారు. ఈనెల 27వ తేదీ నుండి సెప్టెంబర్ 4వ తేదీ వరకు దేవాలయంలో శ్రీ గణపతి నవరాత్ర మహోత్సవాలు ఆధ్యాత్మిక, పూజ, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాల విజయవంతానికి భక్తులందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ రాజేష్, ధర్మకర్తల కమిటీ సభ్యులు పంచుమర్తి శ్రీనివాసరావు, ముళ్ళపూడి రమణమూర్తి, శలంకాయల లీలాకుమారి, వీరమాచనేని శైలజ, పోతురాజు, విజయలక్ష్మి, శసుపల్లి శారద, జి.కనకదుర్గ, అర్చకుడు కపిలవాయి గోపాలశాస్త్రి, ఉద్యోగి పోలవరపు మురళి, సిబ్బంది జెవి. నారాయణ,పెద్ద సంఖ్యలో భక్తులు, పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్పర్సన్ల నియామకంపై అసంతృప్తి

విశాలాంధ్ర-ఉయ్యూరు : మండలంలో పీఏసీఎస్ చైర్పర్సన్ల నియామకం పట్ల టీడీపీ నాయకులు, కార్యకర్తలు వెనుకబడిన, ఎస్సీ వర్గాలు తీవ్రఅసంతృప్తితో ఉన్నారు. బోళ్లపాడు, కలవపాముల, గండిగుంట గ్రామాల పీఏ సీఎస్లకు చైర్ పర్సన్లను నియమిస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తరువులు జారీచేయగా మిగిలిన గ్రామాల్లో పీఏసీఎస్లకు ఇదివరకే నియామకం జరిగిపోయింది. ముదునూరు పీఏసీఎస్ కు ఇంతవరకు చైర్పర్సన్ నియామకం జరుగపోవడం విశేషం. కాగా ఇప్పటివరకు జరిగిన చైర్పర్సన్ల నియామకం పట్ల ఆయా గ్రామాలలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీసీ, దళిత వర్గాలు తీవ్ర అసంతృప్తి తో ఉన్నట్టు సమాచారం. స్థానికంగా నివసించనివారు, పార్టీకి ఏవిధంగా ఉపయోగ పడని వారికి పదవులు కట్ట బెట్టారని రగిలిపోతున్నారు. మండలపరిధిలో పది పీఏ సీఎస్లు ఉండగా అందులో 4 కమ్మ సామాజికవర్గం, 2 కాపు, 2 రెడ్డి సామాజిక వర్గం కు, ఒకటి బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన వారికి చైర్పర్సన్ పదవులు కట్టబెట్టారు. వీరవల్లి మోఖాసా, కాటూరు, సాయిపురం సంఘాలలో బీసీ వర్గానికి చెందిన వారు ఎక్కువగా సంఘ సభ్యులుగా ఉన్నప్పటికీ ఆయా గ్రామాల్లో బీసీలను విస్మరించారని ఆసామాజిక వర్గాలు ఆవేదన చెందుతున్నారు. ముదునూరు, కలవపాములలో ఎస్సీవర్గ జనాబా ఎక్కువగా ఉన్నప్పటికీ ఆవర్గానికి చెందిన వారికి సరైన న్యాయం జరుగలేదని భావిస్తున్నారు. ఇదిలా ఉండగా ముదునూరులో పార్టీ సభ్యత్వం లేనివారు, గ్రామంలో ఓటరుగా లేనివారికి పదవి కట్ట బెట్టే ప్రయత్నంలో ఉన్నారని, స్థానికంగా ఉండనివారు, గ్రామంలో ఎవరికి తెలియని వారికి చైర్పర్సన్ పదవి ఇస్తే అందుబా టులో ఉండని వారు రైతులకు ఎలా ఉపయోగపడతారని ఆగ్రహం వ్యక్తచేస్తున్నారు. దీంతో మండలపరిధిలో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో తీవ్రప్రభావం చూపి పార్టీ నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందేమో అని పార్టీ కార్యకర్తలు ఆందోళన చెందున్నారు.

కూటమి నేతలకు పాలాభిషేకం

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: నాయీబ్రాహ్మణ వృత్తిదారులకు విద్యుత్ రాయితీలు ఇచ్చినందుకు సంఘ సభ్యులు, కూటమి పార్టీల నేతల ఆధ్వర్యంలో విస్సన్నపేటలో ప్రధాన నేతలకు పాలాభిషేకం చేశారు. స్థానిక గాంధీబొమ్మ సెంటర్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ల చిత్రపటాలను పాలతో అభిషేకించారు. కార్యక్రమంలో పలువురు మండల నేతలు పాల్గొన్నారు.

నగరంలో పరదా చిత్ర యూనిట్ సందడి

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట : విజయవాడ నగరంలో పరదా చిత్ర యూనిట్ సందడి చేసింది. చిత్ర ప్రమోషన్ లో భాగంగా నగరం లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ ఈ చిత్రంలో తాను చాలా కష్టపడి చేశానని కంటతడి పెట్టుకుంది. లేడీ ఓరియంటెడ్ రోల్లో తాను మొదటిసారిగా నటించినట్లు చెప్పారు.ప్రతి ఒక్కరి చిత్రాన్ని థియేటర్లకు వచ్చి చూడాలనీ కోరారు.పరదా కథ వినగానే నేను చాలా ఎమోషనల్ అయ్యానని నటించేటప్పుడు కూడా అంతే ఎమోషనల్ అయ్యానని తెలిపారు. ప్రతి హీరోయిన్ ఇలాంటి క్యారెక్టర్ కావాలని కోరుకుంటుందన్నారు. దర్శకులు నిర్మాతలు నామీద ఎంతో నమ్మకంతో ఈ చిత్రాన్ని నిర్మించారనీ వాళ్ల నమ్మకాన్ని కచ్చితంగా ప్రేక్షకులు నిలబెట్టాలన్నారు. కోస్టార్స్ గా నటించిన సంగీత, దర్శన చాలా బాగా నటించారు ప్రతి ఒక్కరూ వారి క్యారెక్టర్ కి జీవం పోశారని తెలిపారు.నటి దర్శన కు తెలుగు భాష రాకపోయినా తెలుగు నేర్చుకొని మరి ఈ చిత్రంలో

నటించారన్నారు. ఈ నెల 22 వ తేదీన విడుదల కానున్న చిత్రాన్ని ప్రేక్షకులు వీక్షించి విజయవంతం చేయాలని కోరారు.అనంతరం దర్శకుడు ప్రవీణ్ కాంద్రేగుల మాట్లాడుతూ పరదా చిత్రం ట్రైలర్ కి ఇప్పటికే విశేష స్పందన లభించిందన్నారు పరదా చిత్రానికి రామ్ చరణ్ ట్రైలర్ లంచ్ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈనెల 22వ తేదీన వరల్డ్ వైడ్ గా ఈ చిత్రం విడుదల కానుందనీ సుబ్బు క్యారెక్టర్ లో అనుపమ పరమేశ్వర్ జీవించిందనీ చెప్పారు.ప్రతి మనిషికి మాస్క్ అనేది ఉంటుందనీ మాస్క్ తొలగిస్తే మనిషి జీవితం ఎలా ఉంటుందో ఈ చిత్రం అలా ఉంటుందనీ వివరించారు. ముగ్గురు హీరోయిన్స్ తో ఈ చిత్రం నిర్మించడం చాలా సంతోషంగా ఉందనీ తెలిపారు. ఈ కథ రాసుకున్నప్పుడే అనుపమ పరమేశ్వరన్ మాత్రమే ఈ క్యారెక్టర్ కి న్యాయం చేయగలరని నమ్మినట్లు చెప్పారు. అనుకున్న దానికన్నా మూవీ కోసం అనుపమ చాలా కష్టపడ్డారని మలయాళ నటి దర్శనకు తెలుగు రాకపోయినా తెలుగు నేర్చుకొని మరి ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్ తో పోటీపడి నటించారన్నారు. ఈ చిత్రంలో రాజేంద్రప్రసాద్, గౌతమ్ మీనన్ ముఖ్యపాత్రలు పోషిస్తున్నారనీ వివరించారు. సినిమా బండి ,శుభం చిత్రాలను ప్రేక్షకులు ఎంతగానో ఆదరించాలన్నారు. పరదా చిత్రాన్ని కూడా ప్రేక్షకులు ఆదరించాలని కోరుకుంటున్నాననీ ఈ చిత్రాన్ని ఓటీటీ ద్వారా కాకుండా ప్రతి ఒక్కరు థియేటర్స్ కి వచ్చి చిత్రాన్ని చూడాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం నిర్మాతలు విజయ్, శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన పరదా చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుందని అఖిలాంధ్ర ప్రేక్షకులు తమ చిత్రాన్ని వీక్షించి విజయవంతం చేయాలని వారు కోరారు.

ఘనంగా లైబ్రేరియన్స్ డే

విశాలాంధ్ర- విజయవాడ ఎడ్యుకేషన్ : విజయవాడ రాగూర్ స్మారక గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి కె.రమాదేవి అధ్యక్షతన జాతీయ గ్రంథాలయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్. ఆర్. రంగనాథన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ టీడీ జనార్ధన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ దినోత్సవం గురించి భారతదేశ వ్యాప్తంగా జాతీయ గ్రంథాలయ దినోత్సవం ఆగస్టు 12 న ఎస్ ఆర్ రంగనాథన్ గారి పుట్టినరోజు సందర్భంగా ఏటా నిర్వహిస్తారు అని పేర్కొన్నారు. పబ్లిక్ లైబ్రరీలతో పాటు, అకడమిక్ లైబ్రరీలు, గ్రంథాలయ వికాసానికి విశేషంగా కృషి చేసిన ఆయన జన్మదినం ను జాతీయ గ్రంథాలయ దినోత్సవంగా నిర్వహిస్తున్నారు అని తెలిపారు. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా గ్రంథాలయాల్లో సభలు, సమావేశాలు నిర్వహించి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, గ్రంథాలయ అధికారిణి కె. రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

మోడల్ పబ్లిక్ స్కూల్లో జాతీయ నులిపురుగుల నిర్మూలన

విశాలాంధ్ర విజయవాడ ఎడ్యుకేషన్ : విజయవాడ రూరల్ మండలంలోని మోడల్ ప్రైమరీ స్కూల్ నందు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదివే విద్యార్థులకు ఆల్బెండజాల్ టాబ్లెట్స్ మధ్యాహ్న భోజనం తర్వాత ఏ ఎన్ ఎం, దివ్య , ఆశా వర్కర్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ యాసుఫ్ సమక్షంలో విజయవంతంగా నిర్వహించారు. ఉదయం అసెంబ్లీ లో హ్యాండ్ వాష్ గురించి ఏ ఎన్ ఎం విద్యార్థులకు చేతులు పరిశుభ్రత గురించి చేతులు కడుక్కోవడం గురించి .. అవగాహనను తెలియజేశారు . అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ యాసుఫ్ ఆరోగ్యమంతమైన పిల్లల కోసం నులుపురుగులను నిలుపేద్దామని నినాదంతో విద్యార్థులకు సూచన చేశారు.

పదేళ్ల వారంటీ ప్రణాళికతో అందుబాటులోకి న్యూ నిస్సాన్ మాగ్నైట్

విశాలాంధ్ర-విజయవాడ: నిస్సాన్ మోటార్ ఇండియా కొత్త నిస్సాన్ మాగ్నైట్ కోసం 10 సంవత్సరాల పొడిగించిన వారంటీ ప్రణాళికను ప్రారంభించిందని నిస్సాన్ మోటార్ ఇండియా ఎండీ సౌరాబ్ వాట్సా తెలిపారు. ఇది ఒక విభాగం మొదటి కస్టమర్ కేంద్రీకృత చొరవ అని, ఇది నాణ్యత, విశ్వసనీయత బ్రాండ్ యొక్క దీర్ఘకాలిక నిబద్ధతను నొక్కి చెబుతుందన్నారు. కొత్త నిస్సాన్ మాగ్నైట్ విజయం సాధించిన వెంటనే ఈ ప్రణాళిక ప్రకటించబడిందన్నారు. మొత్తం ప్రయాణీకుల భద్రతపై 5 స్టార్ రేటింగ్ సాధించిందని, ఏఓపీ (వయోజన ఆక్యుపెంట్ సేఫ్టీ) పై ఖచ్చితమైన 5-స్టార్ రేటింగ్‌తో ఈ ప్రణాళిక 3 సంవత్సరాల ప్రామాణిక వారంటీని అందిస్తుందన్నారు. ఇది 10 సంవత్సరాల పొడిగించిన వారంటీ ప్రణాళిక యొక్క సౌకర్యవంతమైన ప్రణాళికల ద్వారా విస్తరించబడుతుందన్నారు.

ఈ 10 సంవత్సరాల విస్తరించిన వారంటీ ప్రణాళిక వినియోగదారులకు ఎక్కువ విశ్వాసం మరియు మనశ్శాంతిని ఇవ్వడానికి రూపొందించబడిందన్నారు. ఇది నిస్సాన్ యొక్క కస్టమర్ సేవా వాగ్దానంలో భాగం, ఇందులో నిస్సాన్ కస్టమర్లకు స్థిరమైన భవిష్యత్తును విలువ, నమ్మకం మరియు లక్ష్యంగా ఉన్న సేవను కలిగి ఉంటుందన్నారు. ఇది జపనీస్ డీఎన్ఏ, నాణ్యతా ప్రమాణాలు, బలమైన విశ్వసనీయత మరియు ప్రీమియం హస్తకళ మరియు సాంకేతికత యొక్క నిస్సాన్ యొక్క ప్రపంచ వాగ్దానాన్ని బలోపేతం చేస్తుందన్నారు. కొత్త నిస్సాన్ మాగ్నైట్ కురో స్పెషల్ ఎడిషన్‌ను సైతం ప్రారంభించినట్లు చెప్పారు. నిస్సాన్ యొక్క 10 సంవత్సరాల పొడిగించిన వారంటీ ప్రణాళికతో, కస్టమర్లు 10 సంవత్సరాల వరకు పూర్తి మనశ్శాంతిని పొందవచ్చు అని, సమగ్ర కవరేజ్ ఏ నిస్సాన్ అధికారం కలిగిన సేవా వర్క్‌షాప్‌లో దేశవ్యాప్తంగా నగదు లేదా రహిత మరమ్మతులను అందిస్తుందన్నారు. క్లెయిమ్‌ల సంఖ్య లేదా విలువపై పరిమితి లేదని, నిజమైన నిస్సాన్ విడి భాగాలను ఉపయోగించి అధిక నాణ్యత సేవకు హామీ ఇచ్చేటప్పుడు, మరమ్మత్తు ఖర్చులపై గణనీయమైన పొదుపులను నిర్ధారిస్తుందన్నారు. అదనంగా, విస్తరించిన వారంటీ ప్రణాళికను నిస్సాన్ ఫైనాన్స్ ద్వారా కొత్త వాహనం కొనుగోలుతో పాటు సులభంగా నిధులు సమకూర్చవచ్చు అని చెప్పారు.

"కొత్త నిస్సాన్ మాగ్నైట్ భారతీయ కస్టమర్లకు నాణ్యత, విశ్వసనీయత, భద్రత మరియు దీర్ఘకాలిక విలువకు చిహ్నంగా ఉద్భవించిందని, మరియు గ్లోబల్ ఎన్‌సిఏపి నుండి ప్రతిష్టాత్మక 5 స్టార్ భద్రతా రేటింగ్‌తో ఉందని అన్నారు.